THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా.

తుంగభద్రా జలాలను పూర్తిగా రాయలసీమకే వినియోగించాలి
—3-వ పేజీ

ఆంధ్రపత్రిక

3185522

ట్రాముల నిలుపుదలవల్ల ఏర్పడిన పరిస్థితి: ముఖ్యమంత్రి ప్రకటన
—6 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 16 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారము 17-4-1953

ఆంధ్రరాష్ట్ర విభజన నిమిత్తం అధికారసంఘ తొలిసమావేశం

సంస్థానాధీశులకు ఇస్తున్న భరణం మొత్తం

— కట్టూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 జరిగిన మూడు సంవత్సరాలలోను భారత ప్రభుత్వం ప్రైవీపర్సులక్రింద మాజీ సంస్థానాధీశులకు 16 కోట్ల 50 లక్షల 22 వేల మూడువందల్ డెబ్బయి రూపాయలు చెల్లించివున్నట్లు భారత సంస్థానాలమంత్రి డా॥ కట్టూ నేడు పార్లమెంటు రాష్ట్రసభలో వ్యక్తంచేసారు

ప్రైవీపర్సులు పుచ్చుకుంటున్న సంస్థానాధీశులు దేశంలో ఒక 411 మంది దాకా వున్నట్లుగూడా ఆయన తెలియజెప్పారు

ఇక ఈ ప్రైవీపర్సులక్రింద ప్రభుత్వం 1950-51 లో 5681551 రూపాయలుమ్నూ, 1951-52 లో 85028561 రూపాయలుమ్నూ, 1952-53 లో 53837000 రూపాయలుమ్నూ చెల్లించివున్నట్లు ఆయన వ్యక్తం చేశారు

స్వప్రమేయం లేకుండా వచ్చే నిరుద్యోగం

పరిహారం ఏర్పాటు విషయమై స్థాయి కార్మికసంఘ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: స్వయంగా కార్మికుల ప్రమేయమేమీ లేకుండా వారి ఉద్యోగాలు పోయినట్లయితే, వారికి పరిహారం ఏర్పాటుచేసే విషయమై కార్మిక స్థాయీసంఘం వచ్చే పార్లమెంటులో ఆలోచిస్తుందని కార్మికశాఖ మంత్రి వి. వి. గిరిగారు నేడు పార్లమెంటులో సూచించారు.

బొగ్గు, ముడిపదార్థాల కొరత, యంత్రాలు దెబ్బతినటం, ఉత్పత్తి విధానాలు మారిపోవటం మొదలైన కారణాలవల్ల కార్మికులకు పనిపోతే, వారికి పరిహారం ఇప్పించాలని జాతీయ ప్రజాస్వామ్య కాంగ్రెసు శాసనసభ్యుడు హరిహరనాథశాస్త్రిగారు నేడు పార్లమెంటులో ప్రతిపాదించగా, గిరిగారు పై జవాబు ఇచ్చారు.

ఈ విషయమై భారత ప్రభుత్వం 1944 నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక పథకాన్ని పంపించిందనీ, దానిని అమలుపరచటమన్నది యజమానుల ఇష్టానికి వదిలివేయటం జరిగిందనీ బహుశా కొద్దిమంది మాత్రమే దానిని అమలు జరుపుతున్నారనీ రాష్ట్రప్రభుత్వాలు తెలియజేసి వున్నవి. ఈ పథకాన్ని పట్టి పై కారణాలవల్ల నిరుద్యోగం వస్తే, మొదటి పక్షం రోజులకూ జీతంలో ముప్పాతికవంతు, ఆ తరవాతి పక్షానికి సగం ఇవ్వాలి తక్కువ జీతాలవాళ్లకు ముప్పాతికవంతే ఎప్పుడూ ఇవ్వాలి

మదరాసు, ఏప్రిలు 16: మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశ ఇవ్వాళ ఉదయం మదరాసులోని వాణిజ్య కార్యాలయములను దర్శించారు.

ప్రధాన కార్యదర్శిగదిలో రెండున్నర గంటల సేపు ప్రాథమికాంశాల పరిశీలన

శాసనసభల ఆంధ్ర కాంగ్రెస్ సభ్యుల నాయకుని ఎన్నిక: రాష్ట్ర ఆర్థికమంత్రి అభిప్రాయం

కేంద్ర పర్యవేక్షకుడుగా సుక్తాంకర్ నియామకం

మద్రాసు, ఏప్రిల్ 16. మద్రాసు విభజన సంఘం ఇవాళ 12½ గం.లనుంచి 3 గం.ల వరకు కోటలో మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగదిలో సమావేశమై ఆంధ్ర రాష్ట్ర విభజనకు సంబంధించిన ప్రాతిపదిక హంగులను గూర్చి, విభజన సంఘ కార్యక్రమాన్నిగూర్చి చర్చించారు. సమావేశానికి ఎస్. వెంకటేశ్వరన్, టి. ఎ. వర్గీస్, ఒ. పుల్లారెడ్డి, వి. కే. రావుగారలు హాజరయ్యారు. రేపటినుంచీ విభజనశాఖ కార్యదర్శి వెంకటేశ్వరన్‌గారి గదిలో సమావేశమవుతారు.

భారత ప్రభుత్వంవారు ఆంధ్రరాష్ట్ర విభజన కార్యకలాపాల పర్యవేక్షణ కేంద్రప్రభుత్వ పక్షాన కేంద్ర మంత్రి వర్గకార్యదర్శి శ్రీ సుక్తాంకర్‌గారిని నియమించారు. ఈవిధంగా నియమించినట్లు మదరాసు ప్రభుత్వానికి తెలియపరచినట్లు తెలుస్తోంది.

ఆంధ్ర, అలనిన్ద మద్రాసురాష్ట్రాల అవసరాలనూ, ఉద్యోగుల సంక్షేమ పద్ధతులనూ పాటే పరామర్శలో స్థూలంగా పరిశీలించినట్లు తెలుస్తున్నది

"విభజనసంఘ ప్రథమ సమావేశం ఇవాళ జరిగింది వారు చేసే నిర్ణయాలను మంత్రివర్గ ఉపసంఘంవారు పరిశీలిస్తారు మద్రాసు మంత్రివర్గపు వారు చేసే సిఫారసులపై కేంద్ర ప్రభుత్వంవారు ఆఖరు నిర్ణయం చేస్తారు," అని మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు

మద్రాసు ప్రభుత్వంవారు వియుక్తంచిన ఏ విధి విధానమునూ ఆంధ్రులకు పూర్తిగా ప్రాతినిధ్యం వహించినట్లుగా కాదనీ, పూర్తిగా ప్రాతినిధ్యం వహించే ఏర్పాటు చేయవలెననీ శాసనసభల ఆంధ్రకాంగ్రెసు పక్ష శాఖవారు కేంద్రప్రభుత్వానికి విన్నవించడం మంత్రివర్గంపై నెప్పుకలే విశ్వాసరాహిత్యం వెలడించినట్లుగా అనీ, దానిపై ఏమి చెబుతారనీ ఒక పత్రికా ప్రతినిధి అడిగ్గా ఆర్థికశాఖామంత్రి ఇల్లా అన్నారు:

"వారు చేసేపనిమీద ఉద్యోగులకు సంఘానికి వర్తిస్తుందని చేసు అమలు మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగుల ఉపసంఘంపై పరిశీలన సంఘం మాత్రమే కేంద్రానికి సిఫార్సులు మాత్రమే చేస్తుంది దానికి అక్షేపణ ఉండవలసిన పనిలేదు."

ఈ రెండు శాఖల నిర్ణయాలు ముందు రాకపోతే ఆంధ్రప్రభుత్వానికి తృప్తికరంగా ఉండాలికదా?" అని ఒకరు మాటాడిందగా, "ఏ నిర్ణయమైనా చివరకు కేంద్రానిదేకదా?" అని మంత్రిగారు అన్నారు.

శాసన సభల ఆంధ్రకాంగ్రెసుపక్ష శాఖనుని అడుగుపాలుముంటి ఎన్నుకోవడంలో విభజన కార్యకలాపాలతో వారికి పరిచయం ఉండాలన్నది అంతర్యంగాదా అనీ, వారిని ఎన్నుకోవడంలో అర్థం ఏమి అని ప్రశ్నించగా మంత్రిగారు ఇల్లా సమాధానమిచ్చారు

"శాసన సభలలోని ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో సంప్రదింపులు నిర్వహించి వారిని ఎన్నుకొని ఉండవచ్చు ఇది కాంగ్రెసుకు సంబంధించిన అంతరంగికమైన ఏర్పాటు. భారత ప్రభుత్వానికి శాసన సభల ఆంధ్ర

(2 వ పేజీ చూడుడు)

హైదరాబాదులో భూదాన ఉద్యమం

ప్రతి జిల్లాకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయం: మే 5 నుంచీ జయప్రకాశ్ పర్యటన?

హైదరాబాదు, ఏప్రిల్ 15: భూదాన ఉద్యమాన్ని ఇక్కడ ఇతర జనపదాలతో కొనసాగించుటకై ఇటీవల ఏర్పడిన శాసనసభ్యుల సంఘం శాఖాపరంగా తొలిసమావేశం నేడు జరిగింది.

సంస్థానం మొత్తంమీద పేరరింతుటకు నిశ్చయించుకొన్న లక్షన్నర ఎకరాలనూ తీయడానికి లోపల ఎలాగైనా సాధించడానికి జిల్లా జిల్లాకూ ఒక గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించుటకు పథకాలు తీర్మానించుకొన్నారు. స్పీకరు కాశీనాథరావు వైద్యగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. నగరంలో సహా హైదరాబాదు జిల్లాకు 80 వేల ఎకరాలకు గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించారు జిల్లా గరిష్ఠ ప్రమాణాలలో కెల్లా ఇదే పెద్ద మొత్తం

ఈ భూమివిరాళాలను సేకరించుటకై సంఘసభ్యులు జిల్లాలలో పర్యటన చేయాలనీ, ఈ విషయమై జరిగిన పనిని మే నెల 4 మొదటివారంలో ఈ సంఘం తిరిగి సమావేశమైనప్పుడు వారికి నివేదించాలనీకూడా నిర్ణయించబడింది

ఈ భూదాన ఉద్యమం సంబంధంగా తెలంగాణాలోని కొన్ని జిల్లాలయందు పర్యటించుటకై సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణగారు మే 5 న హైదరాబాదు ఇక్కడికి వస్తారని తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రంలో క్షామపరిస్థితులు

10 కోట్లు సాయంకావాలని పార్లమెంటులో కోరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: పార్లమెంటు నేడు తేయాకు ఎగుమతి పన్ను బిల్లుపై చర్చిస్తున్నప్పుడు కాంగ్రెస్ సభ్యుడు ఎస్. వి. రామస్వామిగారు మాట్లాడుతూ, మద్రాసురాష్ట్రంలో క్షామపరిస్థితులు అతీతంగా ఉన్నవనీ, రాష్ట్రంకోరిన 10 కోట్ల రూపాయలను కేంద్రం తక్షణం ఇవ్వకపోతే పరిస్థితి అధికం అవుతుందనీ అన్నారు.

కేంద్రప్రతినిధి మిస్ అనీమాస్కరీన్ మాట్లాడుతూ ప్లానింగ్ కమిషన్ నిర్లక్ష్యం లేకుండనీ, మద్రాసు స్వతంత్రంగా ఉన్నప్పుడే తేయాకు తింటిండోరుకుతుందన్న అభిప్రాయం ఎక్కువవుతున్నదనీ అన్నారు.

ప్రశ్నలసమయంలోపల కిరసనారి (పళ్లకు వ్యవసాయమంత్రి కంజాలీ రావ్ జవాబిస్తూ మద్రాసులో మొత్తం 15 జిల్లాలలో 150 లక్షల మంది ప్రజలు క్షామపరిస్థితులకు గురి అయినవారనీ, వారికి కేంద్రాల తుట్టు సగం భరించవలసినదనీ (48 లక్షల కు మించకుండా), 3 కోట్ల అప్పు ఇవ్వవలసినదనీ అంగీకరించి 14 89 కోట్ల సెక్యూరిటీలను క్షామపథకాలకోసం కేంద్రం కొన్నదనీ తెలియజేశారు.

బియ్యం ధర

ఆహారమంత్రి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 16: ఒరిస్సా నుంచి బియ్యం సముద్రమార్గాన వస్తోందనీ, బర్మా సర్వజయిల సంగతి ఆహార మంత్రి బర్మా వెళ్లి వచ్చాక తెలుస్తుందనీ అంతిపరకు ధరలు తగ్గనూవచ్చు లేదనీ ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇవాళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

రాజకీయ బాధితులకు శాశ్వతికంగా ఇచ్చిన భూములను వారు వారివిూద ఏమన్నా పెట్టుబడి పెట్టి ఉంటే పరిహారమిచ్చే స్థితి పరిశీలించబడుతోందన్నారు.

పాన్ మున్ జాన్ లో సమితి విమానంపై శతఘ్ని కాల్పులు

కమ్యూనిస్టులు తెస్తున్న యుద్ధఖైదీల వాహనాలను పరిశీలిస్తుండగా సంఘటన

టోక్యో, ఏప్రిల్ 15. పాన్ మున్ జాన్‌లో పరటానిమిత్తం కమ్యూనిస్టులు తీసుకువస్తున్న యుద్ధఖైదీల బళ్లనుపరిశీలిందడానికివోయిన సమితి విమానాలమీదనే కమ్యూనిస్టు శతఘ్నులు కాల్పులుసాగించినట్లు సమితి వైమానికుడు లెఫ్టినెంట్ రాబర్ట్ ఎన్ స్మిత్ తెలియజేశారు.

ఈయన సమితి వైమానికులలో మొదటగా కమ్యూనిస్టులు తెస్తున్న యుద్ధఖైదీల దినపను చూడగల్గారు కమ్యూనిస్టులు తామే ఖైదీలను మూడు ముఠాలుగా మూడు దినపలుగా కేసాంగ్‌కు చేరుస్తున్నట్లు సమితి ప్రతినిధులకు తెలియజెప్పారు ఇందులో రెండు దినపలను సమితి విమానాలు గుర్తుపట్టినట్లు అమెరికా పంచమ విమానబలం వారు ప్రకటించారు ఇందులో మొదటి దినప యాంగ్ పాంగ్-నీకి ఈ తీరుగా 10 మైళ్ళ దూరంలో కనిపించింది రెండో దినప పైవాకుకు దగ్గర కనిపించింది

ఈ యుద్ధఖైదీల దినపలతోపాటు కమ్యూనిస్టులు యుద్ధదంగాలకు పర్వపైన పప్పయిలను తెచ్చుకుంటున్నట్లు, ఈ వెళ్ళివచ్చిన వైమానికులు చెబుతున్నారు కమ్యూనిస్టులు యుద్ధరంగాలకు చేరే రోడ్లన్నీ రవాణా లారీలతో క్రిక్కిరిసి వున్నట్లు కూడా వీరు పేర్కొంటున్నారు

పోతే సమితి అధికారులు పాకిస్తాన్‌కు చెరడానికి గాను తాము పూనాకుతీసుకువస్తున్న యుద్ధఖైదీల సమ్మెను నివారించడానికి భావ్యవాయువు ప్రయోగిస్తానని, చెదిరిస్తేగాని, ఆ ఖైదీలు లొంగిరాలేదు. సమితరక్షకులు తమ్ము పరిగ్గా చూస్తామని హామీ ఇస్తేగాని తాము ఓడలమీంచి దిగమని ఈ ఖైదీలు పట్టు గూడా పట్టారు అయితే సమితి అధికారులు వారికి 30 నిమిషాల టైము ఇచ్చి, ఆ లోపల ఎటో ఒకటి తేల్చుకోవలసిందిగా వారిని హెచ్చరించారు. కాగా ఓడలు దిగడానికి అంగీకరించారు ఇది ఇల్లా వుండగా కొరియా యుద్ధ విరమణ సమయంలో జరగకుండా ప్రారంభిద్దామని సూచిస్తూ కమ్యూనిస్టులు పంపిన ఉత్తరానికి, ప్రత్యుత్తరాన్ని పంపవలసిందిగా అమెరికా ప్రభుత్వం జనరల్ కోర్కుకు ఆదేశాలను అందజేసిందన్న వదంతులు కొన్ని బలిసాయి వీటిని నేను ఖండిస్తూ అమెరికా పేటుకాళ్ళవారు ఒక ప్రకటనచేశారు అట్టి ఆదేశాలను యేటిని ప్రభుత్వం జనరల్ కోర్కుకు పంపివుండలేదని వీరు వివరించేశారు

అదీకాక స్వీట్జర్‌లాండుకు యుద్ధఖైదీలను పంపవలసిన తటస్థదేశంగా సమితి అధికారవర్గం సూచించడానికి సిద్ధంగావున్నదని ప్రచారంలోకి వచ్చిన వార్తలనుగూడా ఈ పేటుకాళ్ళవారు ఖండించారు

రు 35000 ల అపహరణ

హైదరాబాద్ గుమాస్తాపై కేసు

హైదరాబాదు, ఏప్రిల్ 15 దొంగ చెక్కులు పృష్ఠించి సుమారు 35,000 రూ॥ ల బాకీ కాకేసిన వేరాన్ని హైదరాబాదు జిల్లా మేజిస్ట్రేటు అరీ హనుమంతరావుగారు ఇవాళ మహమ్మదాలీ అనే ఒక పబ్లిక్ వర్క్స్ శాఖ (మెడికల్ డివిజన్) గుమాస్తామీద ఆరోపణచేశారు

ఇండియాకు నార్వే సహాయం: నిధికి రాజు ప్రారంభోత్సవం

ఆస్లో, ఏప్రిల్ 15: భారతదేశ సహాయనిధి పథకానికు నార్వేరాజు హాకాన్ నేడు ప్రారంభోత్సవం జరిగింది. 'ఒకరోజు భారతదేశాని కివ్వండి' అనే నినాదంతో ఒక అధికార కమిటీ అధ్వర్యాన ఈ నిధిపథకాన్ని ఏర్పాటుచేశారు ఈ కమిటీకి లోగడ సమితిలో నార్వేప్రతినిధివర్గ శాయకుడుగా వుండిన ఆల్ఫ్ కండే అధ్యక్షుడు నార్వేప్రభుత్వం ఇదివరకే 10 మిలియన్ క్రానర్లను మంజూరుచేసివుంది ప్రజా విరాళాలతో ఈ మొత్తాన్ని సమకూర్చడానికి ఈ పథకాన్ని ప్రారంభించారు భారత దేశంలో ఏపనులను ఆదుపరిచే పద్ధతులలో నిర్వహించేందుకు ఈ సహాయంతో నార్వే తోడ్పడుతుంది. ఈ పథకాన్ని ప్రారంభ కార్యక్రమానికి తిరుగ్కొచ్చిన రాష్ట్రపతిపరిపాలన కైరెక్టరు గోపాలన్ నిల్సన్ గౌరవార్థం విందు ఏర్పాటుచేసి ఆహ్వానించారు.

భూగర్భంనుంచి విచిత్రధ్వనులు

బొంబాయి ఏప్రిల్ 15: బొంబాయి రాష్ట్రం పశ్చిమతీరాల్లో పాల్ఘాన్ తాలూకాకుచెందిన గ్రామాల్లో కొన్నిరోజులుగా భూగర్భంలోంచి ఏవోధ్వనులు వినవస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి

విచిత్రమైన ఈ ఉదంతాన్ని గూర్చి పరిశీలన జరిపేందుకు ప్రభుత్వంవారి భూగర్భ శాస్త్రజ్ఞులు త్వరలో ఈ ప్రాంతానికి వేరు తున్నారు

బ్యాంకులు, భీమాసంస్థలు

ప్రభుత్వ అధ్వర్యంక్రిందికి రావాలని అశోక మెహతా వాదన

అలహాబాదు, ఏప్రిల్ 15 "బ్యాంకులను, భీమా కంపెనీలను జాతీయం చేయాల్సిన సమయం ఇంకా రాలేదని ప్రధాని నెహ్రూగారు చేస్తున్న వాదమును మా పార్టీ అంగీకరించదు బస్సులను, రైల్వేలను జాతీయం చేసినట్లు ఈ సంస్థలను గూడా జాతీయం చేయడం అవసరము" అని ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా నేడు యిక్కడ ప్రకటించారు

మెహతాగారు ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ యింకా యిలా అన్నారు "బ్యాంకులను, భీమాకంపెనీలను జాతీయం చేయడంవల్ల చిన్న పరిశ్రమల స్థాపన నిమిత్తం పామరజనులను పెట్టుబడి ద్రవ్యం లభ్యమయ్యేటట్లు చేసే అవకాశం ప్రభుత్వానికి వుంటుంది బ్యాంకులను, భీమాకంపెనీలను నిర్వహించడానికి తగినవారు లభ్యంకారని అర్థం కాకుండా జాతీయం చేయముఖ్ అన్నారు కాని రైల్వేలు నడిపడానికి ప్రభుత్వ బస్సులు నడపడానికి మనుష్యులు లభ్యమవుతున్నప్పుడు ఈ సంస్థలను నిర్వహించడానికి మనుష్యులు దొరకడు పోరకదా?"

ఉత్తర ప్రదేశ్ ప్రాదేశిక శాసనాలలోపాధ్యాయుల కోర్కెలయెడల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని మెహతాగారు ఖండించారు

"ఆరేండు ప్రజలకు సేవచేసే అవకాశం కాంగ్రెసుకు కలిగింది కాని ప్రజల తమపై పెట్టిన బాధ్యతను కాంగ్రెసువారు నిర్వర్తింపజాలకపోయారు ప్రజాసోషలిస్టు పార్టీవారి 14 అంశాల కార్యక్రమమును కాంగ్రెసు శాయకులు అంగీకరించి అమలుచేసి పట్టయితే లక్షలాది ప్రజలకు చేతినిండా పనివుండేది సోషలిస్టుల్యం హెచ్చేది" అని శ్రీ అశోక్ మెహతా అన్నారు

మెహతాగారు నేటి ఉదయం యిక్కడికి వచ్చారు తమ పక్షాన బహుజనులకు పక్షాన

కీలకపదార్థాల ఆర్జనకు కమ్యూనిస్టుచైనా ప్రయత్నం

మత్తుపదార్థాలను ఎగుమతి చేస్తున్నట్లు సమితిసంఘంలో అమెరికన్ ప్రతినిధి ప్రకటన

యునైటెడ్ నేషన్స్, ఏప్రిల్ 15: కమ్యూనిస్టుచైనా అధికారికంగా మత్తుపదార్థాలను అమెరికన్ డాలర్లను, కీలక ద్రవ్యాలను సంపాదిందడానికిగాను ఎగుమతి చేస్తున్నదని అమెరికా ప్రతినిధి హెన్రీ అన్‌సింగర్ నేడు సమితి మత్తుపదార్థాల సంఘంలో ఒక ఆరోపణచేసారు దొంగతనంగా చేరవేసే బంగారాన్ని పుచ్చుకొని, ఆగ్నేయ ఆసియాలో చైనా ప్రభుత్వం ప్రతినిధులు మత్తుపదార్థాల వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు గూడా ఈ ప్రతినిధి ఈ సందర్భంలో వ్యక్తం చేశారు

ఏయే పేర్లతో చైనా ఈ మత్తుపదార్థాలను ముఖ్యంగా పల్లకింగు, హెరాయిన్‌లను ప్రపంచ విపణులలో అమ్ముతున్నారో, ఎక్కడెక్కడ ఈ వ్యాపారంలో వున్నారో, పెకింగు ప్రభుత్వం ఏయే ఏజెన్సీలను ఈ వ్యాపారంలో సంబంధం వుందో, ఏయే చైనా ఖరంలు ఈ వ్యాపారాన్ని చేస్తున్నారో ఆయన ఒక జాబితాగా ఈ సంఘంముందు వుంచారు ఈ వ్యక్తులు, ఈ ఖరంలు, ఈ ఏజెన్సీలు, చైనా కమ్యూనిస్టుల పరాయణంలో, కొరియన్ కమ్యూనిస్టుల పరాయణంలో, జపాను కమ్యూనిస్టుల పరాయణంలో ఈ మత్తుపదార్థాలను జపానుకు చేరవేస్తున్నాయి అక్కడనుంచి ఈ మత్తుపదార్థాలలో కొంతభాగం అమెరికాకు వస్తున్నవి ఈ రాగి ఒక్కచాలర్లను ఆర్జించడంలోపలే కాదు అమెరికాలో మత్తుపదార్థాల అలవాటు పెంపు కలిగించటము చూచి, ఈ దేశాన్ని కెల్బుతీసి ఉద్దేశంతో ఇవి అమెరికాకు తరలుతున్నాయి అని ఆయన అన్నారు

చార్లీ చాప్లిన్

ప్రయాణానుమతి పత్రం అమెరికాకు వాపసు

వాషింగ్టన్, ఏప్రిల్ 15: అమెరికాకు తిరిగివచ్చేందుకు వీలుగా పుచ్చుకొన్న పర్మిట్‌ను చార్లీ చాప్లిన్ అధికారులకు ఇచ్చివేశారు తాను ఈ దేశంలో నివసించ ఏర్పాటుచేసుకోదలచు కోలేదని చూపిస్తూ, ఆయన ఈ పనిచేశారు

సింధు నదీజలాల వినియోగం ఇండియా పాకిస్థాన్ చర్చలు

వాషింగ్టన్‌లో సెప్టెంబరు నెలలో జరగగలవని ప్రపంచబ్యాంకు అధ్యక్షుని ప్రకటన

యునైటెడ్ నేషన్స్, ఏప్రిల్ 15 ఇండియా, పాకిస్థాన్ ఇరిగేషన్ నిపుణులు ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో వాషింగ్టన్‌లో పరామర్శించి సింధునదీజలాల వివిధోపయోగాన్నిగూర్చి సింధులోయ అభివృద్ధినిగూర్చి పరామర్శించవలసి జరపగలరని, పరామర్శించలు జరిపి ఒకపథకాన్ని తయారు చేయగలరని ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాక్ సమితికి తాను ఈ బ్యాంకు కార్యకలాపాలనుగూర్చి పరిశీలించిన నివేదికలో పేర్కొన్నారు

ఈ నివేదికసమర్పణ అనంతరం జరిగిన చర్చలలో భారతప్రతినిధి అనీ యాదవ్ సింగ్ మాట్లాడుతూ సింధునదీ జలాలను ఇతోధికమైన వివిధోపయోగానికి తీసుకురావడం నిమిత్తం ప్రపంచ బ్యాంకు చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. కాని, ఈ బ్యాంకు ఆయా దేశాలకు పరుగుపెడుతున్న అప్పులలో తరతమభేదాలను ఎంచడం, విరక్తులుకావడం పనికిరాదని హెచ్చరించారు.

1952 లో ఈ బ్యాంకు 1534 మిలియన్ డాలర్లు ఆయా దేశాలకు అప్పులుగా యిచ్చింది అయితే ఇందులో ఆసియా అరబ్ దేశాలన్నింటికి కలిపి 180 డాలర్లకన్నా ఎక్కువపట్టలేదు. మరి ఈ దేశాలలో ప్రపంచజనాభాలో 56 శాతజనాభా నివసిస్తున్నది అని ఆయన అన్నారు.

ఈ ప్రాంతాలలో నిత్యాహార్యతులు అధ్వ్య అంతాజరక్కపోవడం అందుకు కారణం అని అంగీకరించినా, తగిన పారిశ్రామికపరాయణ్ని ఇస్తే, ఆ కృషులు నిర్విఘ్నంగా కొనసాగి, ఈ ప్రాంతాలన్నీ అభివృద్ధిలోకివచ్చే

(2 వ పేజీ చూడుడు)

హైద్రాబాద్ మేయరుగా తిరిగి ఆంధ్ర పితామహుని ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 15. నేడ సాయంత్రం జరిగిన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో మూడవపాటి హామీమంతరావుగారే మళ్లీ హైదరాబాదు మేయరుగా ఎన్నికయ్యారు. కడుపునొప్పితో మేయరుపదవికి పదిష్ఠంతడం ఆయనకిది మూడవసారి దివ్యాటి మేయరుగాకూడ మీర్ అహమ్మద్ అలీఖాన్‌గారే తిరిగి ఎన్నికైనారు ఉపయులూకూడ కాంగ్రెసు అభ్యర్థులే

కార్పొరేషన్ అధ్వర్యంక్రింద పాగే వివిధ కార్యకలాపాల పర్యవేక్షణకూ నేడ కార్పొరేషన్ సమావేశం? ప్రత్యేక సంఘాలు నేర్పుకొన్నారు. (స్వ. వి.)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ అధిక వైశాఖ శు॥ చవితి 1953 సం॥ ఏప్రిల్ 17 శుక్రవారం శు॥ చవితి క 4-28 రోహి పా 6-57 వర్జ్యం క 11-8 ల 12-42 కు

మంచిది ఏప్రిల్ 18 శనివారం శు॥ పంచమి క 8-55 మృ పా 7-11 వర్జ్యం పా 8-57 ల 8-38 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచకుండిన పరమప యత్రియమగు తన మనంబున కగు తా కొరంబడ పలియుటకు కరాయుటకు కరవదర్శనరమం కెల్లన్-(మహాభారతము)

శ్రీ విజయ సం॥ అధిక వైశాఖ శు॥ చవితి

శుక్రవారం

బళ్లారి వ్యవహారం

కేంద్రప్రభుత్వం బళ్ళారి జిల్లావిషయంలో అనుసరించిన, అనుసరిస్తున్న విధానం ఎలా చూచినా ఒక విధానం అని అనిపించుకోదు. చారిత్రిక నిదర్శనాలనుబట్టిగాని, వాస్తవిక విషయాలను బట్టిగాని, న్యాయమైన నిర్ణయానికిరాగల సాహసం, ధైర్యం, నైతికశక్తి కేంద్రప్రభుత్వానికి ఈసమస్యా పరిష్కారావసరమున లోపించిందా అన్న అనుమానంకలుగుతున్నది. మద్రాసులో తాత్కాలిక రాజధానిని ఏర్పాటుచేయడం అవసరమనేగాక, తప్పనిసరి అనికూడా భావించిన కేంద్రప్రభుత్వం, తదనుగుణంగా న్యాయమూర్తి శ్రీ వాంచూ తీర్పు ఇచ్చివుండినప్పటికీకూడా, తమిళ నాయకుల ఆందోళన, ఖెదిరింపులకు లొంగిపోయిన్లో, బళ్లారిజిల్లా విషయంలో సూ కర్నాటకనాయకుల ఖెదిరింపులకు, కొందరి అరాదక దర్శలకు లొంగిపోయి వ్యవహరించినట్లు కన్పిస్తున్నది. ఇందువల్ల ఇతర సరిహద్దు ప్రాంతాల విషయంలోనూ అరాదక దర్శలు గాని, హద్దుమీరిన ఆందోళన గాని ప్రారంభంకాగల ప్రమాదం ఏర్పడింది.

మార్చి 25న ప్రధాన మంత్రి నెహ్రూ, మద్రాసు రాష్ట్రంలోని నిర్వివాద ఆంధ్ర ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయుటకు కేంద్రం తీర్మానించినట్లు ప్రకటించి, ఆ ప్రకటనలోనే నిర్వివాద ఆంధ్ర ప్రాంతాలేవో వివరించారు పదకొండు జిల్లాలు, బళ్లారిజిల్లాట్లో, కేల్కారు అవార్డు ప్రకారం ఆంధ్ర ప్రాంతమని నిర్ధారణ అయిన ఆదోని, ఆలూరు, రాయదుర్గం తాలూకాలు నిర్వివాద ఆంధ్ర ప్రాంతంగా ప్రధాన మంత్రి ఆప్రకటనలో స్పష్టం చేశారు. అది మొదలు కర్నాటక ప్రాంతం వారు ఆవేశాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు బళ్లారి జిల్లా యావత్తూ, అనంతపురం జిల్లాలోని రెండు తాలూకాలు మైసూరు రాష్ట్రంలో చేరాలని ఆందోళన ప్రారంభించారు. ఆంధ్రులు మాత్రం 'కేల్కారు అవార్డు' ప్రకారం అసలు ఆ అవార్డే న్యాయసమ్మతంకాదని అప్పట్నుంచీ ఆందోళన చేస్తున్నా, బళ్లారి జిల్లాలోని ఈ మూడు తాలూకాలను మాత్రమె నిర్వివాద ప్రాంతంతో ఏర్పడే ఆంధ్ర రాష్ట్రంలో చేరాలని కోరుతూ వచ్చారు అది ఈనాడు ఆంధ్రుల బలహీనతకు చిహ్నంగా కర్నాటకులు భావించడం జరిగింది. అలాగాక బళ్లారిజిల్లా యావత్తూ ఆంధ్ర ప్రాంతమని ఆంధ్రులు ఆందోళన చేసి వున్నట్లయితే, ఆరు తాలూకాలను ఎట్టి విచారణ, పరిశీలన లేక కర్నాటకులకు దఖలుపరచడం జరిగి వుండేదిగాదు. ఒకసారి నిర్వివాదఆంధ్ర తాలూకాలని కేంద్రప్రభుత్వం అంగీకరించిన ఆలూరు, రాయదుర్గం, ఆదోని తాలూకాలు కూడా తిరిగి బళ్ళారి తాలూకాతో సరిహద్దుకమిషన్ విచారణకు వచ్చివుండేవే కాదు. బళ్లారి పట్నంతోసహా, మొత్తంబళ్లారితాలూకా ఆంధ్ర ప్రాంతమని, బళ్లారి పురపాలక సంఘం, బళ్లారి పౌర సభలు, బళ్లారి తాలూకాలోని పంచాయతీబోర్డులు తీర్మానాలు చేసి స్పష్టం చేసినవి బళ్లారి జనాభాలో హెచ్చుగా వున్న ముస్లింలుకూడా తాముఆంధ్రులమేనని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులలో బళ్లారి తాలూకా విషయమై పత్రికలలోనూ వున్న నిదర్శనాలను, జనాభాను బట్టి నిర్ణయంచేయడానికిబదులు బళ్లారి, ఆదోని, ఆలూరు, రాయదుర్గం, తాలూకా లన్నింటి విషయం విచారించేందుకు, సరిహద్దు కమిషను అధికారంతో ఒక హైకోర్టు న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తున్నది సరిహద్దువిచారణ తప్పని సరి అయినప్పుడు బళ్లారిజిల్లాలోని వది తాలూకాలను అట్టి విచారణకు వదలి వేయుట న్యాయం రాష్ట్రం కొరకని ఆంధ్రులు తమకు రావలసిన ప్రాంతాన్ని ఈవిధంగా వదులుకుంటూపోయిన, చివరికి అసలు రాష్ట్రమే వుండక పోవచ్చును! ఆంధ్రేతరులు ప్రతి ఒక్కరూ ఈ విధంగానే ఆందోళనను ప్రారంభింప వచ్చును కేంద్ర ప్రభుత్వం బళ్లారి విషయంలో ఇప్పుడు చేసిన నిర్ణయం ఇట్టి ఆందోళనను ప్రోత్సహించినట్లు కన్పిస్తున్నది. ఇందువల్ల ఈ పరిణామాన్ని నివారించుటకు ప్రభుత్వం బళ్లారిజిల్లాను పూర్తిగా సరిహద్దు విచారణ సంఘానికి వదలివేయ వలసి యుండెను ఇప్పటికైనా ఆంధ్ర నాయకులు మిగతా అరుతాలూకాలుకూడా 'సరిహద్దుసంఘం' విచారణకు వచ్చేటట్లు చూడవలసి యుండును. ఇప్పుడు ఎలాగూ ఆంధ్ర-మైసూరు సరిహద్దులు బళ్లారి ప్రాంతాలే అయినా సరే చూడడం జరుగుతూ వుందిగనుక కోలారు జిల్లా విషయంకూడా ఇప్పుడే విచారించి సరిహద్దును నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం అవసరం రాష్ట్రం రానున్నదనే ఉత్సాహంలో వీటి విషయమై ఆంధ్రులు పట్టుదల చూపరాదు నసే మన రాష్ట్రంలో చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించిన మూడు తాలూకాలు కూడా సరిహద్దు విచారణ సంఘానికి నివేదించడం జరిగింది ఇట్టి సంఘటనలు ఇకముందు జరుగకుండా చూడవలసి యున్నది అందుకు ఆంధ్ర నాయకులందరూకలసి సమైక్య కృషిచేయగలరని విశ్వసిస్తున్నాం.

సింధు జలాల తగాదాపై చర్చలు

(1-వ పేజీ తరువాయి)

పాకిస్థాన్ కల్పుతుంది. అందువల్ల ఈ అపిలు ఆరల్ జేశాలవారు, ప్రపంచ బ్యాంకువారుకూడా యీ విషయమై తగుశ్రద్ధవహించి పనిచేసి, ఈ ప్రాంతాల వారి అభివృద్ధికి తగినపథకాలు కల్పించడం, వాటినిఅమలుజరపడానికి తగినట్లు ధనసమకూరేటట్లు చూడటంచేస్తే మంచిదని ఆశిస్తూపర్ బంగ్ మూడిశాక్షి

భారతీయ రైల్వేల ఉజ్జ్వల భవిష్యత్తు

శతవార్షికోత్సవంలో కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 రవాణా రైల్వేశాఖమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారు ఈవేళ యిక్కడి భారతీయ రైల్వేల శతాబ్ది పూర్తి ఉత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ, భారతీయ రైల్వేలు ముస్కుందు పూర్వంకన్నాకూడా ఎక్కువ సమర్థతతోను, దక్షతతోను కార్యభారాన్ని నిర్వహించగల వన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

స్వాతంత్ర్యం రాకపూర్వంగూడా మన రైల్వేలు సమర్థంగానే పనిచేస్తూ వుండేవి. భారతీయ రైల్వేలు రెండవ శతాబ్దంలో అడుగు పెడుతున్న ఈ క్షణాన గాటిపూర్వ చరిత్ర తెలుచుకున్న ఎవరికైనా భవిష్యత్తు శుభావహంగా కన్పించకమానదు అయితే, రైల్వేల అభివృద్ధి భారతదేశంయొక్క ఆర్థికస్థితిమీద ఆధారపడి వుంటుందనే విషయం మరువకూడదు ఇవి రెండూ పరస్పర సమాశ్రితాలైన విషయాలు. స్వాతంత్ర్యానికి పూర్వం భారతీయ రైల్వేలు సాధించిన అభివృద్ధినిగూర్చి ప్రస్తావిస్తూ, రైల్వేలు ప్రభుత్వం నిర్వహించాలనికి ప్రతిపాదన, ఆందోళన చేయగాచేయగా, చివరిగిఅర్థమనస్కంగా అమోదించబడిందనీ, ప్రభుత్వం 1937 లో గ్రేట్ ఇండియన్ పెనిన్సులా రైల్వేను, తన్స్ ఇండియన్ రైల్వేను, బర్మా రైల్వేను మాత్రమే స్వాధీన పరచుకుందనీ, దరిమిలాను ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం మిగతా రైల్వేలను కూడా భక్షపరచుకున్నదనీ, చెప్పారు ఇటీవల జరిగిన రైల్వేల సమీకరణ పునర్వ్యవస్థీకరణవల్ల రవాణా యిబ్బందులు చాలవరకు తొలగిపోయాయి

ఇంజన్లకొరత పెట్టెలకొరత తీర్చడానికి పెద పెద్ద కార్ఖానాలనికం నెలకొల్పబడాయి.

టికెట్టు ఛార్జీలను రవాణా ఛార్జీలను క్రమబద్ధం చేయడంఅనేది ఇటీవల ప్రచురింపబడిన పంచ్కారణలలో ముఖ్యమైంది మూడవతరంగతి ప్రయాణీకుల విషయంలో మునుపెన్నడు చూపనంతగా శ్రద్ధ యిప్పుడు చూపబడుతోంది రైల్వే ప్రయాణీకుల పలహారసంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి

పేదవి నిర్ణయసంఘం సిఫార్సులు, మధ్యతరగతి తీర్పులు అమలు జరపటం వల్ల రైల్వేకార్మికుల పరిస్థితి యిప్పుడు మెరుగుపడ్డన్న ఎంతో కాగుపడింది.

రైల్వేకార్మికులకు వైద్యసహాయం, స్కూళ్లవసతులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం విరివిగా ధనం వెచ్చించి వారి అభ్యుదయానికై పర్యత్నిస్తూ లా కృషి చేస్తోంది."

అధ్యక్షుని సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16. భారత రైల్వేల శతాబ్ది ఉత్సవసందర్భాన అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ రైల్వే బోర్డుకు ఈ క్రింది శుభసందేశాన్ని పంపించారు —

భారతీయ రైల్వేలలో పనిచేస్తున్న కార్మికులకేమి ఆఫీసర్లకేమి ఈ పర్యదినాన నా శుభాకాంక్షలను అభినందనలను అందజేయ గోరుతున్నాను వారి భక్తిశ్రద్ధలవల్లను, కృషివల్లను మన రైల్వేలు క్రమంగా అభివృద్ధిచెంది దేశ ఆర్థికవ్యవస్థలో చేటి కలి అత్యంత ప్రముఖమైన పాత్రను వహించగల్గుతున్నాయి. తాము పూర్వం సాధించిన విజయాలను పంచుకోరించుకుంటూ రైల్వే అధికారులూ కార్మికులూ ద్వేషణతో శ్రద్ధాంతో భావి అభ్యుదయసాధనకై నిరంతరంగా కృషి చేయుగలరని ఆశిస్తున్నాను"

నెహ్రూ సందేశం

ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ తన్రిందివిధంగా ఒక సందేశం పంపించారు:- రైల్వేల శత వార్షికోత్సవసందర్భాన మీకు శుభసందేశాన్ని పంపించటం నాకెంతో సుదావహమైన విషయం ఈ 100 సంవత్సరాలలో రైల్వేలు ఎన్నో మార్పులుచెంది అనేక విధాలుగా అభివృద్ధి పొందాయి. ప్రజాసేవపరమార్థంగా రైల్వేలు అభ్యుదయ పరంపరాభివృద్ధి పొందినగలవని ఆశిస్తున్నాను.

రాధాకృష్ణ అధ్వర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అనారోగ్యంగా వున్న కారణంచేత, రేపు న్యూఢిల్లీలో జరుగబోయే భారతీయ రైల్వేల శతాబ్ది పూర్తి ఉత్సవానికి ఆయనస్థానే ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ గారు అధ్యక్షత వహిస్తారు ఉపాధ్యక్షులు ప్రత్యేక రైలులో పాయంత్రం 6 గంటల 30 ని. కు ప్రదర్శన శాలకు వస్తారు.

లాల్ బహదూర్ శాస్త్రిగారు ఉపాధ్యక్షులకి రైల్వేల శతాబ్దిచరిత్ర సంపుటిని బహూకరిస్తారు. రైల్వేలు ఈ 100 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని విషయంగా పెట్టుకొని తీసిన ఫిల్మ్ ఒకటి ఈసందర్భంలో ప్రదర్శించబడుతుంది

రైల్వేలకు సహకారంగా సేవిస్తున్న కొంతమంది వృద్ధకార్మికులను, ఉద్యోగులను ఉపాధ్యక్షులకి పరిచయం చేయటం అవుతుంది

ఉత్సవాలు రాత్రి 8 గంటలకు మూసివేయబడతాయి.

విభజన సంఘ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసుపక్ష నాయకుని ఎన్నికకు సంబంధం లేదు. కాంగ్రెసు అధ్యక్షులు పండిత నెహ్రూభావం ఏమో మాకు తెలియదు. భారత ప్రభుత్వం వారు ఏమైనా సంప్రదించదలచుకుంటే వారిని సంప్రదించవచ్చు అందుకు మద్రాసు ప్రభుత్వ అభ్యంతరం ఏమి? ఆ ఎన్నికకు మద్రాసుప్రభుత్వానికి సంబంధం లేదు స్పెషల్ ఫీసరు నియామకంలో గాని, ఆస్తి అప్పుల పంపకంలోగాని, రాజకీయ విషయాల్లోగాని కేంద్రం సంప్రదించదలచుకుంటే శాసన సభల ఆంధ్ర కాంగ్రెసుపక్ష నాయకుని సంప్రదించవచ్చు"

ఆంధ్రకాంగ్రెసుఅధ్యక్షులుగా వున్న వారు శాసనసభల ఆంధ్ర కాంగ్రెసు పక్ష నాయకుడుగా యెన్నిక గాకపోయినా యితర పక్షాలతో రాయబారాలు పాగించవచ్చునుగదా అని ప్రశ్నించగా నాయకుడుగా ఎన్నిక గాకపోతే అది సత్యంగా, సులభంగా ఉండదని మంత్రిగారు బదులు చెప్పారు.

శాసనసభల ఆంధ్ర కాంగ్రెసుపక్ష నాయకుడుగా మద్రాసు మంత్రివర్గంలో నివారుఒకరు ఎన్నికైనట్లయితే మద్రాసుప్రభుత్వ సంబంధం వారితో ఇప్పుడు ఉన్నమాదిరిగానే ఉండేదా అనగా "అట్టివారు మంత్రివర్గంలో ఒకమంత్రి అవడంతప్ప నాయకత్వానికి అప్పటికి ఇప్పటికి ఎట్టివ్యత్యాసం ఉండేదికాదు" అని మంత్రిగారు తెలిపారు.

యీ నాయకత్వ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వానికి యేమైనా ఉత్తరప్రత్యుత్తరాలు జరగచినవా అనగా తమకు తెలిసి అంతవరకు లేదు అని ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు.

కేంద్రప్రభుత్వం నియమించిన ఆస్తి సంధానోద్యోగిపేరు ఏమైనా తెలిసిందా అనగా తాను తమ పర్యటనమంచి ఇవాళే వచ్చామనీ ఆ ప్రశ్నకు సమాధానమిచ్చే పరిస్థితిలో లేమన్నారు.

రాజభవనం ముందు నిరాహార దీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 15: తమ సమాధుల కష్టనిష్టురాలను తీర్చవందుకు నిరవధికగా పర్సేంటేజ్ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి అహ్మదాలీ ఈ నెల 21వ తేదీనుంచి నిజాంగారి అధికార నివాసమైన రాజభవనం ముందర నిరశన వ్రతదీక్ష పూనిందబోతున్నారు. ఈ సందర్భంలో ఆయన ఒక ప్రకటన జారీచేస్తూ, ఉద్యోగుల స్థితిగతులు చాలా దారుణంగా ఉన్నాయనీ, వారికి మరికైనా ఉద్యోగాలు చూపించదగునని అందులో తెలియచేశారు. (స్వ వి.)

హరికథా కాలక్షేపం

మద్రాసు నగరంలోని, జార్జాయణ మొదలిపేట 24 నెంబరు గృహంలో, ఏప్రిల్ 15 తేదినుంచి మే 18 తేదీ వరకు, నెల్లూరు వాస్తవ్యులు శ్రీపతి పండితా రాధ్యుల పొంబయూర్తిగారు ప్రతిరోజూ సాయంకాలం 6 గంటల నుండి 9 గంటల వరకు, శ్రీ మద్రామాయణము హరికథగా తెప్పేదరు.

సవ్యాంధ్ర అభ్యున్నతి: రైతుల బాధ్యత

ఆంధ్రరాష్ట్ర సప్తమ రైతుమహాసభలో కడియాల గోపాలరావుగారి అధ్యక్షోపన్యాసం

పెదవడ్లపూడి, ఏప్రిల్ 16 "రైతు సంఘముయొక్క ప్రజాతంత్ర కార్యక్రమాన్ని అమలుజరిపే పక్షాలను, ప్రభుత్వాన్నే రైతులు బలపరచాలి. అటువంటి ప్రభుత్వం ఆంధ్రలో రూపొందడానికి రైతులు కృషిచెయ్యాలి," అని ఏడవ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభలకు అధ్యక్షత- వహించిన కడియాల గోపాల రావుగారు ఉద్ఘోషించారు.

గోపాలరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో రాష్ట్ర రైతుసంఘం ఇంతవరకు పాటించిన విజయాలను సమీక్షించారు దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలలోకల్లా ప్రధానమైన సమస్య భూ సమస్యలనీ, ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేయలేక పోయిందని విమర్శించారు

సంవత్సర ప్రణాళికను విమర్శించుతూ ఆకస్మికవ్యవస్థలో ప్రాథమిక సూత్రాలు తీసుకునే పక్షంగా ఈ ప్రణాళిక జయప్రదం కాజాలదన్నారు ఈ ప్రణాళిక పక్రమంగా అమలు జరగాలంటే భూహ్యాన్యవిధానం రద్దు చేసి, దున్నేవానికి భూమియిచ్చి, కీలక పరిశ్రమలను, పారిశ్రామికవాద పెట్టుబడులను జాతీయంచేయడం అవసరమని గోపాలరావుగారు తమఉపన్యాసంలో సూచించారు. దేశంలో మొత్తం ఆర్థిక విధానం, ఉత్పత్తి, పంపకాలను కంట్రోలు చేసే ప్రజాప్రభుత్వం, ప్రజా సహకారంవుంటేనే ప్రణాళిక పక్రమంగా అమలు జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

ఈ ప్రణాళిక అమలుజరిపే సందర్భంలో దేశంలో వున్న పాంతికశక్తి నిపుణులను పక్రమంగా వుపయోగించుకోవాలన్నారు దేశంలో ప్రజల కొనుగోలు శక్తి నానాటికి తగ్గిపోతున్నదని వివరిస్తూ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రుల అవసరాలు పూర్తిగా విస్మరించబడినవన్నారు.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతున్న యీ సమయంలో రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు అన్ని రకాల భూహ్యాన్య విధానాలను రద్దుచేసి పెద్ద ప్రాజెక్టులు నిర్మించి పెద్ద పరిశ్రమలు విరివిగా పెంపొందిపోతే ఆంధ్రదేశం పన్యాన్యమలమై రైతులు ప్రజలు సుఖపడగలుగుతారన్నారు. అప్పుడే ఆంధ్ర దేశాన్ని ప్రజాతంత్రి పద్ధతులలో పునర్నిర్మించడానికి రైతు ఉద్యమ యావత్పక్షాలు వినియోగించ గలుగుతారని గోపాలరావుగారు వివరించారు

రైతుల భూమిసమస్యల పరిష్కారానికి వీలుగా ముందు రైతులకు, వ్యవసాయ కూలీలకు పామరస్యం పెంపొల్పవలన్నారు. భూమి కోసం, పారదర్శ కూపుకులకోసం, విద్యా వైద్య సౌకర్యాల కోసం, కవులుదార్ల రక్షణ కోసం, ఆహార సమస్య పరిష్కారంకోసం అందరూ కలిసి పని చెయ్యడం అవసరమన్నారు.

రైతులు కూలీల మధ్య చీలికలు అవసరమనీ, వ్యవసాయ కూలీల న్యాయమైన కోరికలను రైతులు అర్థం చేసుకొని వాటిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలు కూడా రైతాంగం తమ హక్కుల కొరకు జరిపే పోరాటాన్ని బలపరచాలన్నారు.

రైతు సంఘం విశాలమైన ప్రాతిపదికపైన నిర్మించబడిన సంఘమని వివరిస్తూ ఏ రాజకీయ పక్షాలను బలపరిచినా, రైతు సంఘం ఆశయాలను బలపరిచిన ప్రతి రైతు సంఘంలో చేరివచ్చునన్నారు

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘంలో రైతులు విరివిగా చేరాలని విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర రైతాంగమంతా రాష్ట్ర రైతు సంఘాన్ని బలపరిచి తమ హక్కులను సాధించుకొన గలదని ఆశిస్తూ గోపాలరావుగారు తమ ప్రసంగం ముగించారు.

ఐక్య ఉద్యమం

రైతుసమస్యలు తీసుకొని పనిచేసే పందర్భంలో వివిధ కాజకీయ అభిప్రాయాలు కలిగిన రైతాంగాన్ని రైతు సంఘం లోకి పనికరించి కలిసిపనిచేయడానికి కృషిచేయాలని కార్యదర్శి తన నివేదికలో పేర్కొన్నారు.

[ఈ నివేదికలోంచి 16 వ తేదీపత్రికలో ప్రకటించాము మిగతాఅంశములను యిచట పొందుపరుస్తున్నాం.] —సం.

'అన్ని విషయాలలో ఐక్యత ఘటించడానికి ప్రయత్నించాలి అని పేర్కొనడం జరగలేదు. అంతేగాక కాంగ్రెసువారు చెప్పేమాటలకు చేతలకు ఎక్కడా సంబంధం లేకుండా వున్నది జమీందారీలను రద్దుచేశామన్నారు. [illegible] కూడా రైతులూలీలకు సంబంధ లేదు ఈనాందారీ విధానం రద్దుకాలేదు రైతులుమాత్రం భూములనుండి తోలగింపబడుతున్నారు. మద్రాసు ప్రభుత్వం లక్షయాకరాలుగాఉన్న బంజర్లను గూడా పేదలకివ్వదలచుకోలేదు శిస్తులవిషయంలో బకాయిలన్నీ రద్దుకావాలని పూర్వం వాగ్దానంకూడ వున్నా గ్రామాలలో జిల్లాలలో నిహెచ్చు రైతాన్యారీరేటు విధించబడకుండా ప్రక్కగ్రామాలలోని రైతాన్యారీ రేటుమాత్రమే విధించాలని రైతాంగం తీవ్రఆందోళన చేయాలి. జమీందారీ, ఈనాందారీ సమస్యలపై జిల్లా తాలూకా సంఘాలు కేంద్రీకరించి పనిచేయాలి. ఎస్టేటువారీగా లేదా తాలూకా జిల్లావారీగా ఎస్టేటు రైతు మహాసభలు జరపాలి

రొంపేరు బంజర్లనుగాని, కర్నూలులోని లెయిండ్ భూములనుగాని, లేదా ఇతరభూములనుగాని వేలంపెట్టి ఆమ్మేశపడితిని తీవ్రంగా యెదిర్చి పోరాడాలి.

కాల్చేటి లంకభూముల విషయంలో రైతుఉద్యమాన్ని బలీయం చేయడానికి పశ్చిమ గోదావరి జిల్లా రైతుసంఘం తీవ్రకృషి చేయాలి ఇప్పుడు భూహ్యాములకు యిస్తున్న పాలు తగ్గించడానికి గూడా ఉద్యమం నిర్మించాలి.

ఆహారసమస్య . మిగులు జిల్లాలలో ఆయాజిల్లాకు సరిపోను ధాన్యం ఉంచి మిగతా ధాన్యంమాత్రమే ఎగుమతి అయ్యేట్లు చూడాలని, వసూలయిన లెవీధాన్యంతో చౌకడిపోలు తెరవాలని తిరిగి ఆందోళన ప్రారంభించాలి పంటలుపోయిన పెట్ట ప్రాంతాలలో చెరువుల మరమ్మతులు ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని కోరాలి పై ఆందోళన పోరాటం గ్రామంలోని కూలీలకు కలిగిన రైతులనుండి తక్కువ రేటు పై ధాన్యం అప్పుగా యిప్పించడానికి కృషిచేయాలి సాధ్యమైనంత వరకూ కూలీలకు ధాన్యం రూపంలో నే కూలీ యివ్వాలి ! వ్యాపారపంటలకు కనిష్టధరలు నిర్ణయించి, వాటిధరలు ఆమేరకు పడిపోయినప్పుడు ప్రభుత్వం ఆపంటలను కొని రైతులు దివాళాతీయకుండామాడాలని, సరుకు హామీపై బ్యాంకులు అప్పులిచ్చేట్లు చేయాలని గూడాని వేదికలో సూచించబడింది

కృష్ణపట్టిపై రోడ్డు రెస్యులేటరు నిర్మాణం త్వరగా జరిగేట్లు చేయుటకు, అందువల్ల లాభంపొందే కృష్ణా గుంటూరు జిల్లాలలోని రైతు సంఘాల ఆందోళన చేయాలని వేదికలో హెచ్చరించబడింది. ఆంధ్రరాష్ట్రం విషయం ప్రస్తావించి, నూతన ఆంధ్ర రాజధాని వలంగరికి అందుబాటులో ఉంటే ఆనువైన ప్రదేశంలో పెట్టుకోవాలని సూచించ బడింది.

రైతు సంఘ పథ్యత్వం 158 వేల పైచిలుకు ఉన్నట్లు యిందులో సగం రాయలసీమవారు అయినట్లు, రైతు ఉద్యమానికి యింతవరకూ కేంద్రంగా ఉంటున్న, కృష్ణ గుంటూరు జిల్లాలలో పథ్యత్వం చాలా తక్కువగా చేర్చబడినట్లు వివేదికలో ఉదహరింపబడింది. గ్రామ సంఘాలు పునర్నిర్మాణం కాలేదని తాలూకా జిల్లా సంఘాలు కూడా పరిగణన చేయడం లేదని వివేదికలో పేర్కొనబడింది.

టొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 16: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

పత్తి(100 కు)	159-2-0
బంగారం (1 తు.)	87-12-0
సాలరీస్	58-8-0

కలకత్తాధరలు 156-7-0, 88-0-0, 58-12-0.

స్టాలిన్ శవంపై వేసిన పూలదండ

రు 7200 ఖరీదు: రాజ్యసభలో ప్రశ్నలకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16. మార్షల్ స్టాలిన్ అంత్యక్రియలలో మాస్కోలోని భారతి వ్యవహర్త (భార్తిడిఎఫియర్సు) భారతదేశ ప్రతినిధిగా వున్నారు మన రాయబారి హంగరీప్రభుత్వానికి తన అవవాలు పత్రాలు సమర్పించడానికి బదాపెట్టు వేసి అక్కడ జబ్బుపడి, అంత్యక్రియలకు పశాలమున అందుకోలేకపోయాడు' అని కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శిని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపింది

మాస్కోలోని విదేశీయ రాయబారులు సమష్టిగా పుష్పహారం సమర్పించారని గూడా ఆమె తెలిపింది

ఈ పుష్పహారం ఖరీదు 7,200 రూపాయలని ప్రభుత్వానికి తెలియునా? అని అడిగ్గా తెలియదని ఆమె సమాధానం చెప్పింది.

ఇంత ఖరీగు పెట్టి పుష్పహారంధరించడానికి మాస్కోలోని భారతీయ బారవర్గం ఇక్కడి విదేశాంగ కార్యాలయంవారిఅనుమతికోసం వ్రాసిందా? అని అడిగ్గా మాస్కోలోని రాయబార వర్గంలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలను తెలపాలని ప్రశ్నలు కోరుతున్నారా? అని ప్రధాని సమాధానించారు.

మార్షల్ స్టాలిన్‌ను శాంతంగా వుండనివ్వడం వాంఛనీయంకాదా? అని శ్రీ ఎస్. పి. ముఖర్జీగారు అనగా సభ్యులు నవ్వారు

చైనాకు విజ్ఞాన రాయబారం

ఖర్చు

గత సంవత్సరం చైనాకు వెళ్ళి భారతి విజ్ఞాన రాయబారానికి యా. 1,83,256-8-6 ఖర్చయిందని శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపింది.

ఒక ప్రముఖుడు కంపెనీతో కలిసి ట్రాక్టర్ ఫాక్టరీ నిర్మించే విషయమై ఒకటి ఒరిస్సా ప్రభుత్వంవారి విచారణలో పండింది కాని ఆ విచారణ అంతటితో ఆగిపోయింది' అని వాణిజ్య శాఖమంత్రి శ్రీ కర్మర్కర్ ద్వివేదిగారికి తెలిపారు.

'మిల్లుల ధోతులు, చీరెలు నూటికి 60 వంతులు మాత్రమే ఉత్పత్తి చేయాలనే నియమమువల్ల ఇంతకు మున యిప్పుడే అందవా వేయవీలు లేదు. 1951-52 మిల్లులు సగటున చేసిన ధోతులు, చీరెల ఉత్పత్తి వెలకు 50 వేల చేసు ఇప్పుడు మిల్లుల మొత్తం ఉత్పత్తి 80,000 చేస్తు తక్కిన పనులను చేమగ్గాలు చేయాల్సివున్నది' అని వాణిజ్య పథ్యుడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

మద్రాస్ విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిలు 16: ఇటీవల జరిగిన దినపత్రికలలో క్రింద కనిపించిన నంబర్లవారు ఉత్తీర్ణులైనారు:

యం డి. డిగ్రీ

1 భాగం-వైద్యం

కొత్త నిబంధనలు: 7 9 22 26 29 30

పాత నిబంధనలు: ఎనభయవ ప్యాసు కాలేదు

2 భాగం, మిడ్ వైఫరీ 87 మాత్రము.

యం యస్ డిగ్రీ

1 భాగం, జనరల్ సర్జరీ

కొత్త నిబంధనలు: 54 57 61 78 80 83.

పాత నిబంధనలు: నెల్లిన ఒక్కడు తప్పినాడు. 65 66 68 నంబర్ల ఫలితాలు నిలిపివేయబడినవి.

2 భాగం - ఆప్తాల్మాలజీ

డి ఒ (డిప్లొమా)

12 13 15 16

డి జి ఒ.

8 టు 7 టు 9

డి. యల్ ఓ.

I భాగము: 18 టు 20.

II భాగము: 22 24.

హైద్రాబాద్‌లో 1700 కొత్త ప్రైమరీ పాఠశాలలు

సంస్థాన విద్యాశాఖ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 15 ఈ సంవత్సరం భారత ప్రభుత్వంనుంచి రూ 20 లక్షల సహాయానికి నోచుకున్న ప్రైమరీ పాఠశాలల విస్తరణ పథకంక్రింద వచ్చేవ్యావహారిక సంవత్సరంనుంచి కొత్తగా ఇంకో 1700 పాఠశాలలు పెట్టడానికి సంస్థాన విద్యాశాఖవారు సంకల్పించారు.

దీనితో సంస్థానం మొత్తం మీద మీద గల గ్రామాలు 32,000 గల ప్రైమరీ పాఠశాలల సంఖ్య 12 వేలకు అంగుళంటుంది 9000 గ్రామాలు సమీపమీద ఇప్పటికక్కడ 10288 ప్రైమరీ పాఠశాలలున్నాయి అందులో ఆడపిల్లల కని ప్రత్యేకంగా ఉన్నవి [illegible] సంస్థానం మొత్తం మీద గల ప్రాంతీయ భాషల పరీక్ష ప్యాసు చేసి వచ్చేవారి మూలంగా బహుశా పదవులు కోలుపోయే ప్రైమరీ పడి పంతుల్లు వందరినీ ఈ కొత్త పథకం కింద పనిలోకి తీసుకొంటారని తెలుస్తోంది. (స్వ వి.)

పంచవర్ష ప్రణాళికలో 19 లక్షల టన్నులు దేశంలోనే సేకరణచేసే

సంకల్పం: ప్రజాసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: భారత ప్రభుత్వ ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్ వి. కృష్ణప్పగారు ప్రజాసభలో ఈవేళ సమ

...ల్లాబోర్డు ఉద్యోగులకు ప్రభుత్వ సౌకర్యాలు
...కారం జీతాలు, ఇతర సదుపాయాలు

...పించాలని కృష్ణా జిల్లా బోర్డు ...ద్యోగుల మహాసభ అభ్యర్థన

మచిలీపట్నం, ఏప్రిల్ 15. జిల్లాబోర్డు ఉద్యోగులందరి ప్రభుత్వోద్యోగుల కిస్తున్న ప్రకారం జీతాలివ్వాలని, ...సు పెంచాలని, పిల్లలకు ఉచిత విద్యావైద్యసౌకర్యాలు ...ంచాలని, కృష్ణాజిల్లాబోర్డు ఉద్యోగుల పంచమ వార్షిక ...సభలో రాష్ట్రప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

మహాసభ, క్రితం ఆదివారం ...బోర్డుకార్యాలయ ఆవరణలో ...కంగా అలంకరించబడిన పందిరి ...బోర్డు ప్రెసిడెంటు శ్రీ కొడాలి ...న్నయ్యగారి అధ్యక్షతన జరిగి ...జిల్లా వివిధ ప్రాంతాలనుంచి, ...న ఉద్యోగులు పంపిన ప్రతినిధులు ...ను. రాష్ట్రప్రభుత్వ స్థానిక ...పరిపాలనా శాఖామంత్రి, శ్రీ ...శంకరరెడ్డిగారు మహాసభను ...ప్రారంభించారు. జిల్లాబోర్డు ఉద్యో... సంఘాభివృద్ధికవుమనకు మంత్రిగారు ...గానం చేశారు. బోర్డు ఉపాధ్యక్ష... శ్రీ కె. కట్ట సుబ్బయ్యగారు ...సభకాలమును ఆవిష్కరించారు. ...సభకు అధ్యక్షత వహించిన శ్రీ ...వి వెంకటరత్నంగారు, ఉద్యో...లను సంఘ కార్యాలయానికి ...కరగా భవనం నిర్మించుకొంటు...నకు అభినందించారు. ఉద్యో...లను బాధక బాధాకాలను నివృత్తికి ...గా ప్రయత్నించేటట్లు, సంఘం ...కృషిచేసిన లేఖిగా నివారణ ...దని, కాబట్టి యింతవరకూ యూ...లో చేరని ఉద్యోగులు గూడా, ...చేరి, సంఘాన్ని బలపరచవలసి ...ప్రార్థించారు.

...లను, అలవెన్సులను ఎక్కువ ...లని అడిగేముందు యిటు జిల్లా ...గారు, ప్రభుత్వం గూడా ...పాలక శ్రేణుంది పడుతున్నవన్న ...గను వింధానలని, జీతంక్రింద ...అలవెన్సు క్రింద గాని ...పెంచు పెంచినా, ఎంతో ...అవుతుందన్న సంగతి గ్రహిం... వెంకటరత్నంగారు హెచ్చ...చు.

...ది ఒక విషమచంక్రమణంలాంటి ...జీవితావధి వస్తువుల ధరలు ...డానికి మనం ప్రయత్నించాలి ...లో తరిగిన విలువలు అభివృద్ధియై, ...తరిగిన వస్తువుల ధరలు తగ్గవు. ...నే అన్ని తరగతులు ఉద్యోగులకు ...గా జీతాలు కావాలని అందో ...యడం సూచించిగారు.

...నిక పంచాయతీ ఉద్యోగులకు, రాష్ట్ర ...ప్ర ఉద్యోగులకూ యూనియన్ ...ప్ర ఉద్యోగులకు తారతమ్యం ...డం తప్పనిసరి. అయితే జీతాల ...లంలోనూ, తదితర సదుపాయాల ..., విశేష త్యాగం ఉండ...మాలి. ఉద్యోగుల కష్టాలు ...వారికి తెలియకగాదు. ఆ కష్టా...లు మంత్రి వారి దాలమకున్నా ...గూడా యిబ్బందు లెదుర్కొం...తున్నవని కనుక, బాధక బాధ...ం నివృత్తిచేసుకొని విషయం ...వలం అందరోపపరుచునిదాన్న...వాగ్దానాలకుమోసపోరాదు ...అందోళన చెసేవారికి అధికారం ...పెట్టినా ఆ వాగ్దానాలు నెర...కొందన్నసంగతి గ్రహించాలి. ...ఒకవారి వాట్లు అధికారంలోకి ...ప్రతిపక్షము వేది లేకుండా పీక ...వేస్తారు. ఘటితం తమ కోర్కె...లన్నీ తీరే అవకాశంగూడా ...కొబట్టి, ఎరిని అసంతృప్తి ...ప్రదర్శనలు జరగనికి వినియో...గించే అవకాశం ఎన్నడూ ...దులని కమ్యూనిస్టుల విషయం ...ఉద్యోగులు జాగ్రత్తపడాలి ...ఉద్యోగుల ఉన్నదానితో ...తృప్తిపడి, చిత్తశుద్ధితో పని ...లి తమ ఆత్మగౌరవానికి భంగం ...కలిగే పరిస్థితిలో, తమపై ఉద్యోగు...గౌరవించవలసిన పనిలేదు" అని ...ఘలు ఉద్బోధించారు.

...ద్యోగుల సంఘ కార్యాలయ ...నికి బోర్డువారు కొంత ధనసహా...చేస్తారని వెంకటరత్నంగారు ...నం చేశారు

...మంత్రిగారి ప్రారంభోపన్యాసం ...లేదీ పత్రికలలో పే ప్రకటిం...(—పం)

...ర్డు మాజీ అధ్యక్షుడు రిటైర్డ్ ...ను అయిన యం హనుమయ్యగా...మహాసభలో ప్రసంగిస్తూ, ...ఉద్యోగి, తన జీవితంలో రుజా...పత్రిప్రియత్వం, దైవభీతి అల...కొలని హితబోధ చేశారు ...లంకా రాసంగిన బిందులో ఉద...కార్యక్రమం సమాప్తమయినది.

పాయింత్రం, విషయవివర్తయ సభ జరిగినది ఆ సభలో తయారైన యీ దిగువ తీర్మానాలను రాత్రి మహాసభలో ఆమోదించారు

శ్రీయుతులు మాచిరాజు వరసింహారావు, వి. రామప్రభుత్వం, పి. వి. ఎల్ నరసింహారావు, వి. కె. జాగోతీరావు, మహమ్మద్ జాదసుందరం ప్రభృతులు మహాసభలో ఉపన్యసించారు.

తీర్మానాలు

జిల్లాబోర్డులో పనిచేసే ఉద్యోగులందరికీ ప్రభుత్వోద్యోగుల కిస్తున్న ప్రకారం జీతాలిప్పించాలి, ఉద్యోగ విరమణకు ఉద్యోగ పరిమితి వివిధ వంకరాల నుండి 66 సంవత్సరాలకు పెంచాలని, జిల్లాబోర్డు ఉద్యోగుల కోసం నుమ్ ఒక రూపాయికి అణానుంచి, అణ్ణర చేయాలని జిల్లా బోర్డుప్రభుత్వఉద్యోగుల పిల్లలకు, కాలేజీ తరగతులవరకూ, ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని, అనుభవము పాతుర్యము గల జిల్లాబోర్డు ఉద్యోగులను, మాడల గ్రేడు మున్సిపల్ కమీషనర్లుగను, డిప్యూటీ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగాను నియమించాలని, ప్రభుత్వఅధ్వర్యంలో గాని, లేక ప్రభుత్వ సహాయంతో గాని ఒక ఇన్సూరెన్సు కంపెనీని స్థాపించి, జిల్లాబోర్డు ఉద్యోగులందరికీ, నిర్బంధంగా ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని, ప్రొబేషన్ పూర్తి చేసిన ఉద్యోగులందరికీ ఉద్యోగాలు భాయం అయ్యేంతవరకు వేచి ఉండనక్కర లేకుండా పే-ప్రొటెక్షను సౌకర్యం యిప్పించాలని, జిల్లాబోర్డు ఉద్యోగాలలో ఖాళీ పనే నుందు అవకాశం, జిల్లాబోర్డు ఉద్యోగుల పిల్లలకి యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభికవారు తీర్మానం చేశారు.

ప్రభుత్వోద్యోగులకిస్తున్నట్టే, జిల్లాబోర్డు ఉద్యోగులందరికీ, ఇంటి అద్దె అలవెన్సు యిప్పించాలని కోరుతూ తీర్మానం చేశారు.

విద్య, వైద్యం, తదితర లౌకిక విజ్ఞానవిషయాలపై వ్యాసములతో పత్రిక నడపడానికి సంఘానికి సభికవారు అధికారం యిచ్చారు.

బోర్డు కార్యదర్శి డి సత్యనారాయణగారి నందివెలుగులో సభ సమాప్తమైనది నృత్య, నాటక ప్రదర్శనాలు విశేష కాలక్షేపాలు యేర్పాటుచేయబడినవి. (స్వ వి)

అభినవాంధ్రసిద్ధార్థ కీ॥ శే॥ వీరేశలింగం పంతులు
ఏప్రిల్ 16 జయంతిమహోత్సవం
శ్రీ పాలపర్తి నరసింహము

"దేశ హితైక కార్యవిరతిన్
క్రమపొందినవారి కీర్తి, యే
దేశమునందుఁ బాడరది
దేశమునంగనుక నెల్లు నేర్తి?"

—శ్రీ పోలవాధరాయ కవి.

ఏప్రిల్ పదియారవతేది ఆంధ్రదేశ చరిత్రలో ఒక ముఖ్య పర్వదినము ఇప్పటికి నూటయైదు సంవత్సరముల క్రిందట తొలుదినమున నే అభినవాంధ్ర జన్మదాత యనియు, వర్తమాన యుగ ప్రవర్తకుడనియు ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరేశలింగముగారు రాజమహేంద్రవరమున జన్మించిరి. ఆంధ్రదేశ భ్యుదయమునకై యెడతెగని కృషిచేసి డెబ్బది యొకటి సంవత్సరముల నిండు వార్ధక్యమున 1919 వ సంవత్సరము మే 27 వ తేదీన పరలోకగతులైరి

శ్రీ వీరేశలింగము విఖ్యాతుడగుట తెలియని పండితులు, ఆంధ్రమున ప్రసన్నగ్రంథములు గొన్ని తమ చిన్ని విద్యార్థిని యని పేరుగాంచవలయునని వారి మొదటి అభిమతమై యుండెను కాని అనతికాలములో నే అయన తన అభిప్రాయమును మార్చుకొనెను అతి విస్మదకరములైన అశ్లీలపు మత సాంఘిక పరిస్థితులు అయన హృదయములో తీవ్రమయిన వేదనను జనింపజేసెను మూఢాచారవాసనలై, అజ్ఞాన గ్రస్తులై నాడు ప్రజలు చేయుచున్న విపరీత చర్యలకు, పడుచున్న కష్టములకు అయన మనస్సెంతయు దహించుకొనిపోయెను. అంత యాదవప్రాయమునకే తన జీవితమును సేవకై బద్ధకంకణుడయ్యెను. అప్పటి నుండి అయన జీవన విధానమెల్ల ఈ విధ్వంసమే పరిపాలించెనని చెప్పవచ్చును.

గద్య పద్యములలో నుండి కొందరు పాత్రములకు అమూల్య గ్రంథములు గొన్ని తిని రచించినను ఆధునిక ఆంధ్ర భాషా ప్రపంచములో అయన మూలధనమును మృదు మధురమునకు పదవ రచనకే జానిగాంచినాడు. "గద్యతిక్కన" యని జనులు అభినుతించినారు శ్రీ వీరేశలింగము రచించిన గ్రంథములు అశేషవిధములైనవి. జానిలో సరళలున్నవి, నాటకములున్నవి, హాస్యరస ప్రధానములయిన ప్రహసనములున్నవి; పంపక్క వృత్తమునుండి తెనిగింపబడిన కావ్యములున్నవి; ఆంగ్లనవావదములకు ప్రసిద్ధ రచనలున్నవి; విజ్ఞాన శాస్త్రములున్నవి; నీతి బోధకములకు వ్యాసములున్నవి. ప్రజాప్రబోధకములకు మహోపన్యాసములున్నవి. పండితుల తీ యరాచునట్లు చేయు రసవత్తర కావ్యములున్నవి ధర్మప్రియుల తృప్తిపరుపగల పరోపకార మతి ప్రసంగము లున్నవి ఆంధ్రజాతికి పట్టిగూర్చిన ఆంధ్రకవుల చరిత్రలున్నవి అన్నిటినిమించి అశేషమహత్తులలో కాటు జాతిప్రపాదించిన స్వీయ చరిత్రమున్నది వాఙ్మయవీధులలో శ్రీ వీరేశలింగకవి కీర్తి వలేదు. స్పృశించి ప్రకాశింపజేయని విషయములు గానీ పోకడలు గానీ లేవు.

జాజాయావయములందార్చిన తన శక్తిని సంపాదనమునే శ్రీ వీరేశలింగార్యుడు ఆంధ్రదేశమంతటనే ప్రముఖస్థానమును సంపాదించుకొన్నాడు. కాని వాఙ్మయమునకు తాగావించిన సేవ మూలమునకే అయన మనకు చిరస్మరణీయుడు గాలేడు. అజ్ఞానమువలనను, దురాచారముల మూలమునను సంఘములలో జాజాదివిధములైన అనర్థాలు పడుచున్న దీనజనుల దుస్థితిని దూరీకరణమునకై చేసిన అవిశ్రాంతమైన కృషివలన మన చిరకృతజ్ఞతకు పాత్రుడ యి నా డు. స్త్రీలకు విద్యాగరపుట మహాపాపమని భావించుచు దుర్దినములలో జన్మించి యూర్పులనుచారు చేసిన నిందా పోకడలు కోర్చి శ్రీ వీరేశలింగము జారిపోకపాలకు పోకడానిని ప్రపంచమంతా రాజమహేంద్రవరమున స్థాపించి స్త్రీ విద్యావ్యాప్తికి మార్గదర్శకుడు కైనాడు కాని బాలవితంతువుల పునర్వివాహమును సంఘమందు ప్రవేశపెట్టుటకై అయన చేసిన త్యాగమును, ప్రదర్శించిన ధైర్యస్థైర్యములను సంఘములో కొన్ని మహావిప్లవమును కలిగించెనను అంచనగొండికలను, వ్యభిచారము పెంచునైన దుర్నయములను అయన తనతీక్షణ విమర్శనముల మూలమున నిర్మూలింపయత్నించెను దుష్ప్రవర్తన ఘనుల అయ్యు సంఘములో పెద్దమనుష్యులుగా చలామణియగుచున్న వారి పెందరినో అయన పరిహాసాస్పదులు గానించి రక్షకక్కించెను. ఇటూ ప్రక్క నిషేధ వర్తనీపత్రికలో తా దేయమూచిన్న తీ ప్రాధి క్షేపణముల మూలమున దుర్మతిని నిరుత్సాహపరచును మరియొక వంక ప్రార్థనా సమాజవేదికనుండి తా నొకెంగెడు ఉత్కృష్ట ధర్మప్రసంగముల మూలమున సంఘములో నీతి నియమముల పెంపొందింపజేయుటకై అయన పాటుపడియెను బాలికలకును, వారి జనులకును ఉచితముగా విద్యనుగరపుటకు నియమించి వారుత్సాహపించిన అస్తి కోన్నత పాఠశాల శ్రీజనాభ్యుదయము నందును వారిజనాభివృద్ధియందును వారికి కల గాఢాభిమానమునకు మేటి స్మృతిచిహ్నమై వెలయుచున్నది

శ్రీ వీరేశలింగము సొంత విషయములకై వ్యయము చేయుటయందు మిక్కిలి పిసినారి కాని పరోపకారార్థమై సొమ్మును వెచ్చించుటలో మిక్కిలి ఉదారుడు. ఎంతయు తక్కువ జీతమును తెచ్చుకొను కళాశాల పండితుడయ్యు శ్రీ వీరేశలింగము తన గ్రంథ రచనాదులు మూలమున మనూరు ఏబదివేల రూప్యములు విలువ సేయు ఆస్తిని ఖండపెట్టి, దానినిహితకారిణీ సమాజమునకప్పగించి, తాను స్థాపించినబిరియా నితంతు శరణాలయము, అస్తికోన్నత పాఠశాల మొదలగు సంస్థల నిర్వహణమునకై వినియోగించునట్లు నిర్ణయించెను.

సంఘ మత దురాచార సంస్కరణము నిమిత్తమై అయన జీవితము అంకితమయిన దగుటచే రాజకీయ విషయములలో అయన కోర్కెమును కలిగించుకొన్న వాడుగాడు కాని సాంఘిక విషయములలో మరి రాజకీయ విషయములలో గూడ స్వాతంత్ర్యప్రియుడు భారతదేశము యొక్క రాజకీయాభివృద్ధిని పాధించు నిమిత్తమై దేశీయ మహాసభ స్థాపించబడినప్పుడు అయన ఎంతయు సంతోషభరితుడై రాజమహేంద్రవర పురమందిరములో చేర్పాటు చేయబడిన మహాసభలో దేశీయ మహాసభోద్దేశాదులను గూర్చి ఒక గంభీర ప్రసంగమును గావించెను ప్రజానీకములో రాజకీయ పరిజ్ఞానమును వికసింపజేయుటయే ఇందలి తాత్పర్యము

మానవ హృదయము నకు, అవిశ్రాంతమును దానినిగదులు గదులుగా విభజించుటకు వీలుగాదు స్వాతంత్ర్య ప్రేమి ఒకవారి హృదయములో జనించెనని అయ్యది అనేక మార్గముల అభివ్యక్తమగాక మానదు. సంఘ సంస్కార విషయములో శ్రీ వీరేశలింగము యొక్క నిరంతర కృషివలన ప్రజల మనస్సులలో ఉద్దీప్తములయిన సత్యప్రీతియు, స్వాతంత్ర్యానురాగమును ఇతర విషయములలో గూడ వ్యక్తులై ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి కారణభూతము లయ్యెను. తెనుగువారెల్లరు తామొక జాతివారమనియు, తమకొక వ్యక్తిత్వ మంగలదనియు గ్రహించి ఆంధ్రరాష్ట్ర సంస్థానమునకై ఆందోళనమును ప్రారంభించిరి ఆంధ్రజనులు ఒకటవ రేదిన ఆంధ్రరాష్ట్రము నిర్మాణము కానున్న ఈ శుభ దినమయినను ఆంధ్ర జాతీయుడయినవారై దీనితో కృషి సల్పిన కర్మయోగి శ్రీ వీరేశలింగమునకు మన కృతజ్ఞతాంజలులను సమర్పించుట మన విధి కర్తవ్యము!

"తుంగభద్ర నదీజలాన్ని పూర్తిగా రాయలసీమకే వినియోగించాలి"

అనంతపురంజిల్లా ఆహారోత్పత్తి సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

అనంతపురం, ఏప్రిల్ 15. సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులద్వారా, కృష్ణా నదీజలం అందని రాయలసీమ ప్రాంతాలకు, తుంగభద్రా నదీజలాన్ని పూర్తిగా వినియోగించాలని, ప్రభుత్వాన్ని అర్థిస్తు మొన్న మంగళవారంనాడు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. అహమ్మద్ గారి అధ్యక్షతను ధర్మవరం తాలూకాఫీసులో జరిగిన జిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

రాయలసీమ ఇతర ప్రాంతాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని మొదటి మొట్టమొదట తయారుచేసిన పథకం కర్నూలులో, తుంగభద్ర మొదలకాల్వ త్రవ్వకానికి దర్యాప్తు జరిపించుటకు ప్రభుత్వం తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని, గూడా తీర్మానంలో కోరారు

ఈతీర్మానాన్ని కాడిపత్రి ఎం ఎల్. ఎ. శ్రీ సుబ్బారాయుడుగారు ప్రతిపాదించగా, ధర్మవరం ఎం ఎల్ ఎ కాకిట్టి శ్రీనివాసులు గారు బలపర్చారు.

భారత ప్రధాని వద్దకు ప్లానింగ్ కమిటీ వద్దకు, యీసందర్భంలో త్వరలో పే రాయవారం పెళ్లమన్న ని గమక అనవసరమైన వర్షతీసు కొందుకు వీలుగా యీతీర్మానాన్ని ఉభయ ప్రభుత్వాలకు పంపవలెనని కలెక్టరును కోరుతూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

పత్తికి, కరీదరం, మాడేపల్లి, మొదలగు గ్రామాలకు హిందూపురంనుంది, విద్యుద్ధక్తి సరఫరాచేసే పని మంజూరుచేసి, త్వరగా ఆమలు జరపాలి వ్యవసాయ బావులే ఎలక్ట్రిక్ మోటర్లకు అయ్యే ఖర్చు భరించాలన్న మరియు, రైతుల ప్రయోజనార్థమై ప్రభుత్వ జారద్రవ్య నీతినిబట్టి తొలగించాలని ప్రభుత్వాన్ని అర్థించారు.

నిర్జీవమైన కడుపులోపుగా బావులు త్రవ్వుకోలేక పోయిన రైతులకు ఉద్ధరణం నుంచి, సదరు బావులనిమిత్తం యిచ్చిన పట్టాడీని రద్దులుచేయడం, కాలమార పరిస్థితులన్నప్రాతిపాల్యంవల్ల రైతులు దుస్థితిని గమనించి, ఒక ప్రధాన పత్రికారంవరకూ బాయిదా వేయడం అవసరమని ప్రభుత్వానికి సూచిస్తూ తీర్మానాన్ని రచించిన తీర్మానం ఆమోదింపబడినది. వ్యవసాయంలో నవీన పద్ధతులను పాటించేందుకు, బుక్కపట్నంలో, ఒక వారంరోజులు సుమారు 60 మందికి శిక్షణ యివ్వడం అవసరమని, యిందుకయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని, పేరుచేసిన మూడవ కమిటీ వారిచే ఆమోదింపబడింది.

ఇంతకుపూర్వం, శ్రీయుతులు కె కాంతిప్ప (కల్యాణదుర్గం) యస్. శివశంకర్, తదితర అనధికార సభ్యులు, ఎనుగు పెద్దారు ప్రాజెక్టు పూలీల అవస్థలు, తెలియజేశారు. కంట్రాక్టర్లు సక్రమంగా పనికాలంలో పూలీ యివ్వనందున పూలీలు వెళ్లిపోతున్నారని, పూలీల బాధకాధకాల నివారణకు వెంటనే చర్యతీసుకోవాలని కోరారు.

ప్రాజెక్టు పని నిర్వహిస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు సమాధానం చెబుతూ, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ సమీపాన చీఫ్ ఇంజనీరుగారు కోరి, వర్క్సు నూచించడంవల్ల, హెడ్ వర్క్సు పని శాశ్వతికంగా ఆపివేయబడిందని, పూలీలకు, మిగతాచోట్ల పని చూపబడిందని, కొందరు పూలీలు వెళ్ళిపోయారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వును అనుసరించి, పూలీలకు పూలీ రేటు పాలుగోవంతు తగ్గించినట్లు గూడా తెలియజేశారు.

1952-56 సంవత్సరంలో మంజూరైన గ్రాంటు మొత్తం 15 లక్షల రూపాయలు పూర్తిగా ఖర్చు చేయబడినది 1953-54 సంవత్సరానికి 30 లక్షల రూ.లు గ్రాంటు కోరడమైనదని, యింతవరకు ఏ సమాధానము ప్రభుత్వం వద్దనుంచి రాలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టు 56 లో పూర్తికావాలని నిర్ణయింపబడింది కాలవలపని దెబ్బు మంజూరైతే, 55 లోనే ముగించవచ్చునని అన్నారు

సమావేశ వర్తనలను ముగిస్తూ, కలెక్టరుగారు రైతులకు ఋణాల క్రింద ప్రభుత్వంవారు 8 లక్షల రూ.లు మంజూరు చేశారు. కాలువ 10 x 0 కిలోమీటర్లు తయారుచేయడానికి ప్రభుత్వం తనకు అధికారమిచ్చిందని, కొంతకాలంక్రింద మూసివేయబడిన 12 రోడ్డు పనులను తిరిగి ప్రారంభించుటకు అంగీకరించారని కలెక్టరుగారు చెప్పారు.

జిల్లా పరిస్థితులను గురించి, సహాయ కార్యక్రమాలను గురించి వివరంగా ప్రభుత్వానికి తెలియజేశారని తాను నూచించిన కార్యక్రమాలను త్వరలో నే ప్రభుత్వం మంజూరు చేయగలదని ఆశిస్తున్నానని చెప్పారు

1952 సంవత్సరంలో భూమిశిస్తు రెమిషన్ 450 గ్రామాలకు లభిస్తుందని, రెమిషన్ మొత్తం లక్షా యాభైవేలుండవచ్చునని అన్నారు. (స్వ. వి.)

ఏలూరులో ఆంధ్ర హైకోర్టు

పట్టణ న్యాయవాదుల విజ్ఞప్తి

ఏలూరు, ఏప్రిల్ 11: ఏలూరులో అనువైన భవనాలు చాలా ఉన్నందున్న ఆంధ్రరాష్ట్ర హైకోర్టును ఏలూరులో ఉంచవలసిందిగా ఆంధ్ర శాసన సభ్యులను కోరుతూ, విన్న విలూరు న్యాయవాద సంఘంవారు అవసరమనుకొంటే ఏకగ్రీవంగా తీర్మానించారు ఈ తీర్మాన వివరాలను, కాంగ్రెసు కృషికారు, ప్రజాసోషలిస్టుపార్టీల ఆంధ్రశాసనసభ్యులకు తెలియజేస్తే విమర్శం ఈ క్రింది ఉపసంఘం కూడా నియమింపబడింది. శ్రీ తిల్లాప్రగడ సేనాపతిరావు, శ్రీ మల్లిఖార్జునరావు, శ్రీ ఎస్ కె. వి. కృష్ణారావు, శ్రీ రావిపాటి వీరరామారావు, శ్రీ వారణాసి పద్మనాభంగారు.

సమావేశానికి శ్రీ కంభంపాటి నారాయణ రావుగారధ్యక్షత వహించారు.

సంఘమువారు ఆంధ్ర రాష్ట్రాన్ని జూలై 1953 కే నిర్మింపవలసిందిగాను, రాష్ట్రపాలన జరగిన తోలనుండి కూడా రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఉండవలెనని అభిప్రాయ పడుతూ, ఆ ప్రకారం ఆంధ్ర హైకోర్టును ఆంధ్రరాష్ట్రంలో కి ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూకూడా తీర్మానించారు. (స్వ వి)

చేనేతపరిశ్రమకు రక్షణ
జాతీయ చేనేతకాంగ్రెసు అధ్యక్షుని మాదనలు

పాలకొల్లు, ఏప్రిల్ 14: జాతీయ చేనేతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నడిపెట్ల గంగరాజాగారు చేనేతపరిశ్రమ రక్షణకై కొన్ని సూచనలు చేస్తున్నారు.

చేనేతపరిశ్రమ ఎంతటి దుస్థితిలో వున్నదో, అందరికీ తెలుసు కొన్ని వేలకొద్దీ సొసైటీలు దివాళాతీసినవి. కొన్ని వస్త్రంతో పడుతున్నవి.

చేనేతలోర్డుల నిర్మాణం జరుగుతుందని శ్రీ కృష్ణమాచారిగారు ప్రకటించడం సంతోషకరమైన విషయం. ఈ బోర్డుల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. పరిశ్రమ గత, ప్రస్తుతచరిత్రనుపూర్తిగా అర్థంచేసుకున్నవారు పరిశ్రమకు తగు రక్షణ కల్పించగలవారిని సభ్యులుగా నియమించబడాలి. ప్రభుత్వం ఒక పథకాన్ని పరిష్కరించుటకు ఒక ప్రకారంగా సిద్ధం చేస్తే మరియొక సమస్య పుట్టుకొస్తున్నదీ కనుక జరిపిన నివేదికలు, లెక్కలు పరిశీలించగలిగే వారు మాత్రమే ప్రతి నిధులు అయి వుండాలి.

ప్రభుత్వం యీ తీరువనూతనలు, అమలు పరిస్తే చేనేతప్రజలకు కొంత రక్షణ కల్పించినట్లగుతుంది

లడ్డీకి కనీసమజూరీ ప్రజలు నిర్ణయించాలి పారిశ్రామికులు తయారు చేసేటట్లుగా స్థానిక కార్పొరేషనులు కొనాలి ఒప్పేటట్టాన్ని పెన్షనుండు నుండి కార్పొరేషనుకి పట్టిడీ గ్రాంటయివ్వాలి. మగ్గాలపాడుర్యం బట్టి, మూలధనంబట్ల జరుపరించి మూలధన పన్ను యివ్వాలి.

నెలకు మగ్గానికి రూ. 20 మూలధన 40 రూపాయలు, రూ 40 మూలధన 80 లు, రూ 60 మూలధన 20 లు, రూ. 80 మూలధన 15 లు రూ. 100 మూలధన 10 లు. పన్నులు యివ్వాలి. ఇలాచేస్తే నెలపని ఆదాయం మగ్గానికి రు 80 లు వుంటుంది."

కరాచీ, ఏప్రిల్ 15: పాకిస్తాన్ ప్రధాని జనాబ్ మహమ్మద్ అలీ భారత ప్రధాని నెహ్రూకు ఇంకో ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది. అయితే ఈ ఉత్తరంలో అయన ఏమి వ్రాసినది ఇంకా బయటకు పొక్కలేదు.

రక్షణశాఖ వ్యయంపై గట్టి అదుపు అవసరం
రాజ్యసభలో రంగా, కుంజ్రూ ప్రభృతుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: రాజ్యసభలో ఈవేళ అధ్రాప్రియేమకా బిల్లుమీద జరిగిన చర్చలో ఎన్. జి రంగా, డాక్టర్ కుంజ్రూ ప్రభృతులు రక్షణశాఖను తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వ్యయంపై ముఖ్యంగా రక్షణశాఖ వ్యయంపై గట్టి అజమాయిషీ అదుపు ఏర్పాటు చేయాలని సభ్యులనేకమంది సూచించారు

కృషికార్ లోక్‌పార్టీ నాయకులు ఎన్ జి రంగాగారు మాట్లాడుతూ, ఆయా శాఖలకు మంజూరు చేయబడిన ధనం దుర్వినియోగం కాకుండా పార్లమెంటు చెయిర్మన్లతో కమిటీలు వేసి పరిశీలించాలనీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ యింకా మరుగుగా పనిచేయటం నేర్పుకోవాలనీ హెచ్చరిక చేశారు సభ్యుల సూచనలపై ఏ సమీక్షలు తీసుకున్నదీ తెలుపుతూ తయారుచేసిన నివేదికలు యింకా వివరంగా పనిచేస్తే రంగా ఉండాలని ఆయన అన్నారు సలహాసంఘాలను రద్దుచేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాలనీ, మంత్రివర్గ సభ్యులు అనధికార సభ్యులను తమ మిత్రులుగా పరిగణించి వారి సూచనలను సలహాలను ఆదరించాలనీ, రంగాగారు విజ్ఞప్తి చేశారు రక్షణ శాఖకు కొత్తయంత్రాలను కొనేవిషయమై ప్రభుత్వం త్వరలో నిర్ణయానికి రావాలని సూచించారు

పర్యాటకులు శ్రీ ఖాన్ గారు (కాంగ్రెసు - రాజస్థాన్) మాట్లాడుతూ, తన పంజాబులో పంజాబాల శాఖవారు ప్రభుత్వానికి విధాలాలను నిర్దేశించటమేకాని దేశంలో పరిపాలనలో కూడా జోక్యం కల్పించుకుంటున్నదనీ, అనేక సంస్థానాలలో ఈనాడు పూర్వంలాగే ద్వంద్వ పరిపాలన అమలు జరుగుతున్నదనీ, విమర్శించారు వి తిరగతి రాష్ట్రాల ప్రజలంతే అపమ్మకం తృణీకారభావం ప్రదర్శించటం తగదని ఆయన హెచ్చరించారు,

వి రాజ్ (కమ్యూనిస్టు - ఒరిస్సా) మాట్లాడుతూ, హీరాకుడ్ ప్రాజెక్టును గురించి పబ్లిక్ అకౌంట్సు కమిటీ తయారుచేసిన నివేదికను పరిశీలిస్తే ఈ ప్రాజెక్టుక్రింద డబ్బు దుర్వారా చేయబడుతున్నదని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శలు యథార్థమేనని తేలుతున్నదనీ, రక్షణ శాఖవారి అన్న రాష్ట్రాన పడుతున్న యుంత్రాగారాలలో పని తక్కువగా వున్నందున, అయుధ పాలు గరిష్ఠతగు వాడకం వస్తువులు గూడా ఆ యంత్రాగారాలలో నే ఉత్పత్తి చేయడానికి పూనుకోవాలనీ సూచించారు

శ్రీయుతి కోయుచెట్ అభ్యాప్రసంగిస్తూ, రక్షణశాఖ ఆడిట్ రిపోర్టులను అప్రాప్రియేషన్ అకౌంట్లను పార్లమెంటుకు సమర్పిస్తున్నందుకు పార్లమెంటులో కాలహరణం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది.

ఒకవంక ఇండియాలో కొంత ప్రాంతం యింకా ఫ్రెంచివారి ఆక్రమణక్రింద వుంటూ వుండగానే, భారత ప్రభుత్వం పోయి విద్యుత్పరికరాల ఉత్పత్తి నిమిత్తం ఒక ఫ్రెంచి కంపెనీ సహాయాన్ని అర్థించటం కోస్తనీయం అని ఆమె అన్నది

డాక్టర్ కుంజ్రూ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విదేశ వ్యవహారాలశాఖకు తోడు రక్షణ శాఖనుగూడా స్వీకరించటం తమకు మించిన బరువును పెత్తికొన్నట్లు కోపడమేనని, ఎంత ప్రతిభావంతుడు కష్టపడి పని చేయగల్గినవాడికి కూడా ఈ రెండు పదవులు కలిపి నిర్వహించటం దుర్భరమనీ, అన్నారు.

రక్షణశాఖ పునర్వ్యవస్థీకరణ కమిటీ సిఫారసులు పరిశీలనగా ఎంతో డబ్బు ఆదా అవుతుందని, అర్థికశాఖామంత్రి చెప్పిన మాటలను పురస్కరించుకొని, సాంకేతిక నిపుణులు కొనివారు ఆ కమిటీలో సభ్యులుగా నియమించబడాలనీ, వారి సిఫారసులను తొందరపడి అమలు జరపరాదనీ, కుంజ్రూగారు హెచ్చరిక చేశారు

రఘువీర్ సింగ్ గారు (కాంగ్రెసు-మధ్యభారత్) తంతి తపాలా శాఖ పనుర్ధరంగా పని చేయటలేదని విమర్శించారు.

అనంతరం సమాచార సమాచార శాఖాధికారి పడింది.

తూర్పు రైల్వే

1953 ఏప్రిల్ 16 నుండి సవరింపబడిన రాక పోక వేళలు

* అదనపు ప్యాసెంజరు బండ్లు, సబర్బన్ బండ్లు ప్రవేశపెట్టబడినవి
* ప్యాసెంజరు బండ్లు, సబర్బన్ బండ్లు పొడిగింపబడినవి
* బండ్ల నంబరులు సవరింపబడినవి

1953 ఏప్రిల్ 16 నుండి రాకపోక వేళలు సవరింపబడినవి. ఎక్కువ ముఖ్యమైన మార్పులు దిగువ తెల్పబడినవి. ఈ తేదీనుండి బండ్ల నంబరులు కూడ సవరింపబడును.

ఇప్పటివున్న బండి నం	తూర్పున ఉండగల బండి నం	వివరణ	స్టేషను	విడుదల వేళ	స్టేషను	చేరు వేళ
1 అప్	61 అప్	ఢిల్లీ మెయిలు	హౌరా	రా. 8-15	మొగల్ సరాయ్	ఉ 7-38
3 అప్	3 అప్	అలహాబాదు మీదుగ బోంబాయి మెయిలు	"	రా. 9-00	"	ఉ 8-32
5 అప్	78 అప్	పంజాబ్ మెయిలు	"	రా 7-20	"	ఉ 6-27
2 అప్	42 అప్	నాగపూర్ మీదుగ బోంబాయి మెయిలు	"	రా 7-35	నాగపూర్	సా 4-15
4 అప్	48 అప్	మద్రాసు మెయిలు	"	సా 4-40	కాల్తేరు	ఉ 10-15
7 అప్	88 అప్	తుఫాన్ ఎక్స్‌ప్రెస్	"	మ 12-10	మొగల్ సరాయ్	రా, 12-31
39 అప్	69 అప్	జనతా ఎక్స్‌ప్రెస్	"	రా 10-05	"	మ. 2-00
8 అప్	301 అప్	పూరీ ఎక్స్‌ప్రెస్	"	రా 8-50	పూరీ	ఉ 7-40
10 అప్	45 అప్	జనతా ఎక్స్‌ప్రెస్	"	రా 10-05	కాల్తేరు	సా 6-30
2 డౌన్	62 డౌన్	ఢిల్లీ మెయిలు	మొగల్ సరాయ్	రా 10-28	హౌరా	ఉ 10-18
4 డౌన్	5 డౌన్	అలహాబాదు మీదుగ బోంబాయి మెయిలు	"	లా. 11-12	"	ఉ 11-05
6 డౌన్	74 డౌన్	పంజాబ్ మెయిలు	"	రా. 8-00	"	ఉ. 8-55
1 డౌన్	41 డౌన్	నాగపూర్ మీదుగ బోంబాయి మెయిలు	నాగపూర్	ఉ 10-00	"	ఉ. 7-40
3 డౌన్	44 డౌన్	మద్రాసు మెయిలు	కాల్తేరు	సా. 4-10	"	ఉ. 10-45
5 డౌన్	84 డౌన్	తుఫాన్ ఎక్స్‌ప్రెస్	మొగల్ సరాయ్	రా. 8-01	"	సా. 4-20
40 డౌన్	70 డౌన్	జనతా ఎక్స్‌ప్రెస్	"	సా. 6-30	"	ఉ. 7-05
7 డౌన్	302 డౌన్	పూరీ ఎక్స్‌ప్రెస్	పూరీ	రా. 7-00	"	ఉ. 6-40
9 డౌన్	46 డౌన్	జనతా ఎక్స్‌ప్రెస్	కాల్తేరు	ఉ 6-50	"	ఉ 4-45

ప్రవేశపెట్టబడిన అదనపు బండ్లు

i) బల్లార్షా & మొగల్ సరాయ మధ్య పురియ్ ఒక వైపుకు ఒక బండి — III వ తరగతి వసతితో
ii) కటక్ & గయలమధ్య పురియొక వైపుకు ఒక బండి
iii) పీల్దా & దత్తాపుకూర్ లమధ్య పురియొక వైపుకు ఒకబండి
iv) పీల్దా & పోడిపూర్ లకు పురియొక వైపుకు ఒక బండి — I, ఇంటరు, III తరగతుల వసతితో
v) పీల్దా & కొంతువరాలమధ్య పురియొక వైపుకు ఒకబండి
vi) పీల్దా & బారుయ్‌పూర్ లమధ్య పురియొక వైపుకు ఒకబండి
vii) పీల్దా & డైమండ్ హార్బర్ లమధ్య పురియొక వైపుకు ఒకబండి
viii) హౌరానుండి డెయాలీకి ఒక బండి మాత్రమే

ప్యాసెంజరు బండ్ల పొడిగింపు

అసన్‌సోల్-మహబూబ్‌పూర్ ప్యాసెంజరు బండ్లు అసన్‌సోల్-పూరీ ప్యాసెంజరు బండ్లను తోలగించి పూరీవరకును, పూరీనుండియును దిగువ వేళలకు నడచునట్లు పొడిగింపబడును.

181 అప్ పూరీ-మహబూబ్‌పూర్ ప్యాసెంజరు			182 డౌన్ మహబూబ్‌పూర్-పూరీ ప్యాసెంజరు		
ఉ 6-00	ఉ. వేళ	పూరి	చే వేళ	రా. 8-48	
ఉ 8-16	ఉ. వేళ	అసన్‌సోల్	ఉ వేళ	రా. 1-15	
ఉ 8-49	ఉ వేళ	మొగల్ సరాయ్	ఉ వేళ	ఉ. 7-40	
ఉ 11-20	చే. వేళ	మహబూబ్‌పూర్	ఉ వేళ	ప. 6-55	

ఖరగ్‌పూర్-భద్రక్ ప్యాసెంజరు బండ్లు ఖుర్దారోడ్డు-కాల్తేరు ప్యాసెంజరు బండ్లను తోలగించి కాల్తేరు వరకును, కాల్తేరునుండియును దిగువ వేళలకు నడచునట్లు పొడిగింపబడును.

825 అప్ ఖరగ్‌పూర్-కాల్తేరు			826 డౌన్ కాల్తేరు-ఖరగ్‌పూర్		
సా. 3 40	ఉ. వేళ	ఖరగ్‌పూర్	చే. వేళ	ఉ. 11 05	
రా. 10 41	ఉ. వేళ	భద్రక్	ఉ వేళ	ఉ. 5 81	
ఉ. 6 30	ఉ వేళ	ఖుర్దారోడ్డు	ఉ. వేళ	రా. 9 00	
రా. 9 45	చే. వేళ	కాల్తేరు	ఉ. వేళ	ఉ. 4 40	

పీల్దా—సైహాతి లోకల్ బండి ఒకటి రాణాఘాట్ వరకును రాణాఘాట్ నుండియును నడచునట్లు పొడిగింపబడినది.

యస్ 857 అప్			యస్ 858 డౌన్		
మ. 12.52	ఉ. వేళ	పీల్దా	చే. వేళ	సా. 4 58	
మ. 2.09	ఉ. వేళ	సైహాతి	ఉ. వేళ	సా. 3 39	
సా. 6.18	చే. వేళ	రాణాఘాట్	ఉ. వేళ	మ 2 35	

పీల్దా - సైహాతి లోకల్ బండ్లు రెండు బంగేల్ - సైహాతి బ్రాంచి బళ్లను రెంటిని తోలగించి బంగేల్ వరకును, బంగేల్ నుండియును దిగువ వేళలకు నడచునట్లు పొడిగింపబడును.

యస్ 828 అప్			యస్ 888 అప్	యస్ 880 డౌన్		యస్ 402 డౌన్	
ఉ. 6.30	రా 5 15	ఉ. వేళ	పీల్దా	చే. వేళ	ఉ. 10 10	రా. 10 25	
ఉ. 7 40	రా. 7 41	ఉ. వేళ	సైహాతి	ఉ. వేళ	ఉ. 8 56	రా. 9 12	
ఉ. 8 05	రా. 8 10	చే వేళ	బంగేల్	ఉ. వేళ	ఉ. 8 28	రా. 8 40	

కుచడ - హౌరా లోకల్ బండి ఒకటి పోడువారులును, రెండు వేళ రెండుళన్న ఎక్కువ దినముల పెలవు వచ్చినపుడు ఆ పెలవు దినముల మరుసాడును, పొంగ్ మారానుండి దిగువ వేళలకు నడచును.

యస్ 6 డౌన్		
పొంగ్‌మారా	ఉ. వేళ	ఉ. 5 06
కుచడ	ఉ. వేళ	ఉ. 5 86
హౌరా	చే. వేళ	ఉ. 7 24

బండ్ల మళ్ళింపు

(ఎ) నం 17 అప్ & 18 డౌన్ (నం. 87 అప్ & 88 డౌన్‌గా క్రొత్త నంబర్లు ఇవ్వబడినవి) బండ్లు పీల్దాకును, పీల్దానుండియును నడచునట్లు మళ్లింపబడినవి ఈ బండ్లు పీల్దా-మొరాదాబాద్ లమధ్య ఎక్స్‌ప్రెస్ ఇండియాయను, మొరాదాబాద్-ఢిల్లీలమధ్య ప్యాసెంజరియాయను పీలువబడును

(బి) నం 89 అప్ & 40 డౌన్ హౌరా-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లు (నం. 69 అప్ & 70 డౌన్‌గా క్రొత్త నంబర్లు ఇవ్వబడినవి.) కాన్పూర్ వి కొద్దిదూరమునుగాక బంగేల్ మీదుగ నడచునట్లు మళ్లింపబడినవి.

సరాసరి నడచు పెట్టెలు

(ఎ) హౌరా-తాతానగర్ సరాసరి నడచు పెట్టెలు ఒక రెండవతరగతి పెట్టె, ఒక ఇంటరు, 8 వ తరగతి కలిసినపెట్టె) ఇప్పటి నం. 64 అప్ & 83 డౌన్ హౌరా-రాంచి-హజారిబాగ్ ఎక్స్‌ప్రెస్ బండ్లలో నడుపబడుచున్నవి ఇకనుండి నం 14 అప్ & నం 18 డౌన్ హౌరా-జాగపూర్ ప్యాసెంజరు (828 అప్ & 824 డౌన్‌గా క్రొత్త నంబర్లు ఇవ్వబడినవి) బండ్లకు తగిలింపబడును

(బి) తాతానగర్-అసన్‌సోల్ సరాసరి నడచు పెట్టెలు (3 వ తరగతి, ఇంటరు కలిసినపెట్టె ఒకటి, 3 వ తరగతి లగ్జేజ్, ప్రేక్షకులకిసినపెట్టె ఒకటి) దిగువ బండ్లకు తగిలింపబడును.

తాతానగర్ నుండి అసన్‌సోల్‌కు

నం 808 అప్ హౌరా-రాంచి-హజారిబాగ్ ఎక్స్‌ప్రెస్ మీదచాండిల్‌కు
నం 422 డౌన్ దుర్గాపూర్-ఆద్రా ప్యాసెంజరుమీద, ఆద్రాకు
నం 851 అప్ ఖరగ్‌పూర్-అసన్‌సోల్ ప్యాసెంజరుమీదఅసన్‌సోల్‌కు

అసన్‌సోల్ నుండి తాతానగర్‌కు

నం 182 డౌన్ మహబూబ్‌పూర్-పూరీ ప్యాసెంజరుమీద, ఆద్రాకు
నం 815 అప్ హౌరా-ఆద్రా-దుర్గాపూర్ ప్యాసెంజరుమీద, సిసిక్
నం 823 డౌన్ జాగపూర్-హౌరా ప్యాసెంజరుమీద, తాతానగర్‌కు

ఆత్రేయపురం హైస్కూలు భవనం

గ్రామోద్ధరణ మంత్రి ప్రారంభోత్సవం

అమలాపురం, ఏప్రిల్ 14: మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ శాఖా మంత్రి, శ్రీ ఎస్. వి. పి. పట్టాభిరామారావుగారు విన్న ఉదయం, రాజమండ్రినుండి ఆయన బస చేరి కాలి మీదుగా ఆత్రేయపురం వచ్చారు. మంత్రిగారికి వారివెంట వచ్చిన, అధికార అనధికార క్రమముఖులకు గ్రామస్థులు, ఊరిచెలువల స్వాగతమిచ్చి, బ్యాండుమేళాలతో ఊరేగింపు హైస్కూలు ఆవరణపద్దకు తీసుకొని వచ్చారు. స్కూలుకర్మిత్ అధ్యక్షుడు నుదునూరి గోపాలరాజు, అయ్యగారి సుబ్బారావుగారలు, మంత్రి పట్టాభిరామారావుగారికి, కళా వెంకటరావుగారికి పూలమాలలు వేశారు

స్కూలు ఆవరణలో జాతీయపతాకమును మంత్రిగారు ప్రతిష్ఠించి, అనంతరం, మహాత్మాగాంధి హైస్కూలు నూతన భవనమునకు ప్రారంభోత్సవం జరిపారు

శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం జరిగింది ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరి క్రింద ఉత్సవసభ శ్రీ కళా వెంకట్రావుగారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది. కొత్తపేటశాఖా కాంగ్రెసుసంఘం తిరస్కరణ కాకినాడ మున్సిపల్ సూర్యనారాయణ మహాత్మాగాంధి హైస్కూలు ఉపాధ్యాయుల తిరస్కరణ ముద్య వెంకట సత్యనారాయణ, ఆత్రేయపురం పంచాయతీబోర్డు తిరస్కరణ కె సుబ్రమణ్యం గారలు మంత్రిగారికి స్వాగతప్రశ్నలు సమర్పించారు.

ప్రస్తుతం అమలులోఉన్న జి. ఓ. లనన్ మార్పుచేసి, పంచాయతీబోర్డుల నిధినుండి, విద్యాసంస్థలకు విరాళములుగా యిస్తేనవలసిందిగా, యీ స్వాగతప్రశ్నలలో కోరారు.

శ్రీయుతులు వేదుల వెంకట్రావు, పులుసుర్తి రామారావుగారలు, మంత్రిగారిని, స్కూలభివృద్ధికి విరాళము లిచ్చిన దాతలను ప్రశంసిస్తూ పద్యాలు చదివారు.

శ్రీయుతులు పంబూరి సీతారామరాజు, జి. జ్ఞానప్రభు పేరన్న చౌదరి, అయ్యగారి సుబ్బారావుగారలు, మంత్రిగారిని ప్రశంసిస్తూ ఉపన్యాసాలు చేశారు.

స్వాగత ప్రశ్నలలో స్కూలువిస్తరణకు సహకరించి సహకరించి చేయడానికి యథాశక్తి తోడ్పడతానని మంత్రిగారు వాగ్దానం చేశారు

దేశ ధనవ్యయమును తీర్చి దిద్దవలసిన వారు విద్యార్థులేను. విద్యార్థి జీవితంలోనే క్రమశిక్షణ అలవరచుకోవాలని పలహాయిచ్చారు. ప్రస్తుత విద్యావిధానం లోపభూయిష్టమైనదే నన్న సంగతి అంగీకరిస్తూ, విద్యార్థులు, విద్యార్థి దశ గడచగానే, స్వతంత్రంగా జీవించగలుగునటకు గాను చేతివృత్తులు నేర్చుకోవాలని అన్నారు ఇందుకు గాను, విద్యాలయాలలో, చేతివృత్తులలో శిక్షణాశాలలు కల్పించడం అవసరమని మంత్రిగారు అన్నారు.

స్కూలులో, కళా వెంకటరావుగారి చిత్రపటాన్ని మంత్రి పట్టాభిరామారావుగారు ఆవిష్కరించారు కళా వెంకట్రావుగారి ప్రతిభ, ప్రజలకు వారుచేసిన సేవ మాత్రే, వారు ఆంధ్రేతర రాష్ట్రంలోగనుక పుట్టి ఉంటే యింతకన్నా ఉత్కృష్టమైన పదవిలో ఉండేవారని మంత్రిగారన్నారు.

హైస్కూలుకమిటీ అధ్యక్షులు శ్రీ దుసూరి గోపాలరాజుగారు, అమలాపురంలో విశ్రాంతిసదనం నిర్మించి ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. ఆ విధంగా కార్యక్రమం సమాప్తి అయినది. మంత్రిగారికి వారి పరివారానికి విందు చేశారు. (స్వ. వి.)

మ్యునిసిపలు గరల్సు హైస్కూలు వార్షికోత్సవము

కాకినాడ, ఏప్రిల్ 14: పురపాలక బాలికోన్నతి పాఠశాల పందవ వార్షికోత్సవము డాక్టరు మిస్ కె. మీనాక్షిగారి అధ్యక్షతన శిశ లేదీన గరల్సు హైస్కూలు ఆవరణలో జరిగింది.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మూదానుణిగారు పాఠశాల నివేదిక సమర్పించారు. ఆడపిల్లలు యింకను హెచ్చుగా బాలికోన్నతి పాఠశాలలో చేరుటకు తల్లులు ప్రోత్సహించాలనీ, దీని అభివృద్ధికి విరాళాలు హెచ్చుగా యివ్వాలని కోరారు. బాలికోన్నతి పాఠశాల స్థాపించిన నాటి మ్యునిసిపల్ చైర్మన్ కాకి యింటి నీలాపతి రావుగారి అకాలమరణానికి సంతాపము వెలిబుచ్చారు. పాఠశాల రైటరు శ్రీ పుష్పలూరి నూనెయ్యరావుగారి అకాల మరణానికి కూడ సానుభూతి తెలియజేశారు

అధ్యక్షులు మిస్ మీనాక్షి గారు బాలికలకు వేరే స్కూళ్లు ఉండటం శ్రేయోదాయకమన్నారు ఆహార పద్ధతులు గురించి, ఆరోగ్యవిషయం గురించి చెప్పి, శీలం పెంపొందించుకొని, విజ్ఞాభివృద్ధికి తోడ్పడాలని బాలికలను హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్ర మేర్పడుతున్న శుభ సమయంలో తెలుగుభాషా ప్రాశస్త్యమును గురించి చక్కగా వేర్పుకోవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు. ఏకమత్యంలో రాష్ట్రనిర్మాణము జరగాలని అన్నారు ఆటల పోటీలలో గెలుపొందిన బాలికలకు మీనాక్షిగారు బహుమతులు పంచిపెట్టారు వినోద, నాటకప్రదర్శనములో కార్యక్రమము ముగిసింది. వస్తు ప్రదర్శనము కూడ యేర్పాటుచేశారు.

మిడిల్ స్కూలు వార్షికోత్సవం

మ్యునిసిపలు మిడిల్ స్కూలు, ద్వితీయ వార్షికోత్సవము 12 వ తేదీన కాకినాడ ప్రిన్సిపలు పబుడ్డి శ్రీమతి డబ్ల్యు. వి. రాజేశ్వరమ్మగారు బహుమతులిచ్చారు. శ్రీ ఆర్. లక్ష్మీపతి, మ్యునిసిపలు కమిషనరుగారు జాతీయపతాకం పందనమావిరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. సత్యనారాయణ మూర్తిగారు మిడిల్ స్కూలు పచ్చే యేడాదినుంచి హైస్కూలుగా మారగలదని అన్నారు వినోద ప్రదర్శనములు జరిగాక కార్యక్రమము ముగిసింది.

కణ్ణకా హైస్కూలు వార్షికదినోత్సవం

చిత్తూరు, ఏప్రిల్ 14: స్థానిక కణ్ణకా హైస్కూలు వార్షికదినోత్సవం "సౌత్ ఇండియన్ టీచర్ల యూనియన్" అధ్యక్షులు శ్రీ ఎస్ పటరాజన్ గారి అధ్యక్షతన మొన్న జరిగినది దైవప్రార్థనా వంతరం హెడ్‌మాస్టరు శ్రీ రాజా మునిస్వామి నాయుడుగారు అధ్యక్షుడు, మున్నగువారకు స్వాగతమిచ్చుచు, వార్షికనివేదికను చదివారు పిమ్మట, శ్రీ పి. చిన్నమ రెడ్డిగారు విద్య, ఆటలు, పత్రికలు, నాటక ప్రదర్శనం, పిటి పోటీలలో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులు పంచిపెట్టుచు, పై పరీక్షలలో ఉత్తీర్ణులుకాని పిల్లలను ధైర్య, స్థైర్యవచనములతో ప్రోత్సహించారు.

తరువాత, అధ్యక్షులు శ్రీ పటరాజన్ గారు ఆరు సంవత్సరాల కాలంలో నిరంతర అభివృద్ధికి వచ్చిన పాఠశాలను ప్రశంసించుచు, స్కూలు అధికారులు తమ విద్యార్థులతోపాటు యితర స్కూళ్లలోని పిల్లలకున్న ఆటల పోటీలలో అవకాశం కల్పించి బహుమతులు యిచ్చినందుకు సంతోషం వెలిబుచ్చారు.

పార్వతీపురం బోర్డుహైస్కూలు వార్షికోత్సవం

పార్వతీపురం, ఏప్రిల్ 14: పార్వతీపురంబోర్డు హైస్కూలులో ఆంధ్రోద్యమదినోత్సవమున్నూ, పాఠశాలవార్షికోత్సవమున్నూ జరిగినవి 6 వ తేదీ ఉదయం శ్రీ యం. వి. రామమూర్తి పంతులుగారి అధ్యక్షతన జరిగిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పేరి సూర్యనారాయణగారు సభాధ్యక్షులు శ్రీ కొల్లిపాటి రామంగారు మిడిల్ స్కూలు పచ్చే యేడాదినుంచి హైస్కూలుగా మారగలదని అన్నారు వినోద ప్రదర్శనములు జరిగాక కార్యక్రమము ముగిసింది.

కాకినాడ పి. ఆర్. కళాశాల

అభివృద్ధి లోకి తేవాలని విద్యామంత్రికి విజ్ఞప్తి

కాకినాడ ఏప్రిల్ 12: మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుగారు నిన్నటిరోజున కాకినాడలో పి. ఆర్. కళాశాల సందర్శించినప్పుడు, కళాశాలప్రిన్సిపాలు శ్రీ టి. యు. రావుగారు, పి. ఆర్. కళాశాల హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ పి. పరశింహారావుగారు స్వాగతమిచ్చారు.

ప్రిన్సిపాలుగారు సమర్పించిన స్వాగత పత్రములో పిఠాపురం రాజావారికళాశాల ప్రభుత్వమువారు స్వాధీన పఱచుకొన్న తరువాత కళాశాలలో పనిచేయు వారికి ప్రభుత్వ నియమము అమలుపరించిన పదుపాయములు, వేతనములు రావలసియున్నవనియు, యీ విషయమై తగు శ్రద్ధను తీసుకొని వెంటనే ప్రభుత్వమువారు చర్య తీసుకోవలెననియు, కనుక ప్రభుత్వము ఉద్యోగంలోనే వున్నట్లుగా పిరికి చూడవలెననియు, కళాశాల సంపత్తులు వినియోగమునకు ప్రభుత్వము తోడ్పడవలసినదని ఆశిస్తున్నామనియు చెప్పారు.

మంత్రిగారు జవాబిస్తూ యీ కళాశాల యొక్క పరిస్థితి యిప్పటికి కామన అవగాహన చేసుకొంటున్నామనియు, ఆంధ్రదేశంలో యింత పెద్ద పద్యాయము లేనందున సమస్యలు అవసరించి పదుపు ఇచ్చుట గమనించి దగినదనియు, ఈ సంక్లిష్ట పరిస్థితుల ఆర్థిక స్థోమతు ఉండినట్లే ప్రభుత్వము వారు తీసుకొన్నారనియు ఉద్యోగ బృందమువారి అనుమతికాలము, భయాందళి తొలగునదనియు, ప్రభుత్వ కళాశాలల సిబ్బందికి వచ్చే వేతనాల పదుపాయములు వీరికి కూడ ఏర్పరచి, కళాశాలను పరిపాలించి" హామీ యిచ్చారు. స్టాఫ్ కౌన్సిలు సెక్రటరీ శ్రీ కొత్తపల్లి వెంకట్రావుగారు, ప్రిన్సిపాల్ కళాశాలకు అభివృద్ధి చేయుటకు యీ కళాశాలకు కావలసినన్ని వసతులు ఉన్నందున సమర్థులైన అధ్యాపకులు లేనందున ప్రభుత్వమువారు పర్యవేక్షణ అభివృద్ధికి తోడ్పడి ఉన్నత స్థితికి తేగలరని నమ్మకం కలిగిస్తున్నారు.

మంత్రిగారు కాలేజీ స్టోర్సు సందర్శించి యీ స్టోర్సు పద్ధతిలో యితర కాలేజీలు కూడ స్టోర్సు పదుపుకొని విద్యార్థులకు సహాయ పడవలసినదని చెప్పారు.

పిమ్మట మంత్రిగారు తూర్పుగోదావరి జిల్లా హరిజన సేవక సంఘంవారి చే నడుపబడుచున్న హరిజన బాల బాలికల వసతి గృహమును చూశారు. శ్రీ కె. తంగోపంగారు వీరికి స్వాగత మొసంగి, విజ్ఞాపన పత్రము సమర్పించారు

మంత్రిగారు తగు సమాధానమిచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్

కాకినాడ, ఏప్రిల్ 12 ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ కర్నూలు మున్సిపల్ కౌన్సిలర్ కె. రామకృష్ణారావుగారు ఎన్నికైనారు ఆరోబరు 16 తేదీదాకా సభ్యులుగా ఉంటారు.

తాడేపల్లిగూడెంకు మంత్రి శ్రీపట్టాభి రామారావుగారికి

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 14: మన్నారుగుడి గ్రామ ముఖ్యుడు యలమాటూత్యులు శ్రీ పి. పట్టాభిరామారావుగారు భీమవరంలో జరుగు కిరాణా వర్తకుల రెండవ వార్షికోత్సవములో పాల్గొనుట నిమిత్తం విన్న ఉదయం పెదులలో యిర్పాటుకని చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ పి. వెంకటస్వామినాయుడు, భీమవరం డిప్యూటీ కలెక్టరు యం. అబూనస్రీన్, చింతలపాటి వరప్రసాదరావు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మూగంటి రామనీడు, ముత్తిలూడి నారిశ్చంద్రప్రసాద్, పానిక కాంగ్రెసు వారులు పెలగల దానిరెడ్డి, యస్. ఆర్. అత్తిలిగారు స్వాగతమిచ్చి, పూలమాలలు వేశారు. తర్వాత మంత్రిగారు ఇద్దటనుంచి కారులో సరాసరి భీమవరం వెళ్లారు.

(స్వ. వి.)

కీ॥ శే॥ రుక్మిణీ లక్ష్మీపతిగారి చిత్రపటా విష్కరణ

గుంటూరు వైద్యకళాశాలలో

గుంటూరు, ఏప్రిల్ 14: స్థానిక వైద్యకళాశాలలో కీ. శే॥ శ్రీమతి పరుంట రుక్మిణీ లక్ష్మీపతిగారి చిత్రపటం ప్రభుత్వ విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుగారు 10-వ తేదీన ఆవిష్కరించారు దీన్ని శ్రీ కాశారామమోహన శాస్త్రిగారు తయారు చేశారు. పట్టణ మెడికల్ ఆఫీసర్ యోగేశ్వరరావు వైద్యకళాశాలకు బహూకరించారు జిల్లాకలెక్టరు శ్రీ కృష్ణస్వామిగారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ప్రొఫెసరాంతరం డా॥ వి. ఆర్. శర్మగారు చిత్రకారుని ప్రశంసిస్తూ ప్రసంగించారు వైద్యకళాశాల అధ్యక్షులు శ్రీమతి కె. పారిగారు బహుమతి స్వీకరిస్తూ, శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారిని ప్రశంసించారు. రాజకీయ సాంఘికరంగాలలో వీరుగా పని చేసిన వేదలను వివరించారు. శ్రీ వేళరాజా కామయంతిరావుగారు పురజనుల తరఫున తమకృతజ్ఞత తెలిపారు. విద్యామంత్రి శ్రీ కృష్ణారావుగారు ప్రసంగిస్తూ యీలాగా అన్నారు।

శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగారి పట్టుదల, ధైర్యసాహసములు అద్వితీయాలు. జాతీయోద్యమంలో పాల్గొని జైలుజీవితంగడిపారు. కాకినాడ పట్టణ డిప్యూటీ కలెక్టరుగను, ఆరోగ్యశాఖ మంత్రిణిగాను ఆమె సమర్థతతో తమ కర్తవ్యం నెరవేర్చారు. జీవితం వైద్య పాఠశాలను కళాశాలగా మార్చడానికి ఆమె కృషి చేశారు. ఆయుర్వేద యునానీ వైద్యశాల అభివృద్ధికి దోర్పడిన కేంద్రపరిశోధనాలయం ఆమె కృషివల్లనే జరిగింది మాతృదేవతకు ఆమె కూడా ఆకాశమంతటికి కృతజ్ఞతా చిహ్నంగా నుండగలదు.

మంత్రిగారు, పంచెములలో గెలచిన బాలబాలురులకు, యోగ్యతాపత్రములు, బహుమతులను పంచివారు.

ధన్యవాదాలయినప్పిమ్మట జాతీయ గీతముతో సభ జయప్రదముగ ముగింపబడెను.

విద్యార్థి సారస్వతసంఘ వార్షికోత్సవము

రాపూరు, ఏప్రిలు 15: విద్యార్థి సారస్వతసంఘ పందవ వార్షికోత్సవము 11 వ తేదీన బోర్డు హైస్కూలు ఆవరణలో శ్రీ దండమూడి వి॥ రత్నరామయ్యశాయుడుగారి అధ్యక్షతన జరిగెను ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణయ్యగారు తమ నివేదికలో గతి అయిదు సంవత్సరములలో పాఠశాల యొక్క అభివృద్ధినిగురించి ప్రస్తుతము అసంపూర్తిగా నిలచిపోయిన కట్టడమును పూర్తిచేయవలసిన ఆవశ్యకతను గురించి తితితర పాఠశాలావసరములు విపులముగా వివరియపర్చి దాతలు ఉదారగుణము చూపవలసియున్నదన్నారు. సంఘ కార్యదర్శి తమని వేదికలో విద్యార్థి పుస్తకభాండాగారమును వృద్ధిచేయుటలో పాఠులయొక్క సహకారము అర్థించారు శ్రీ కె. బాబు వెంచుదరసింహులు శెట్టిగారి మ్యుతి విద్యార్థులు తిరపున పాలుభూతి తెలిపి తిరి శ్రీమాన్ ముదిమర్తి కొండమూడారావులుగారు "సవ్యసాహిత్యము" అను అంశముపై ఉపన్యసించారు. పిదప విద్యార్థులు విచిత్ర వేషధారణ పోటీలు, బహుమతులప్రదానం జరిగినది.

ఆంధ్రసారస్వత సమాజ వార్షికోత్సవం

స్థానిక బోర్డు హైస్కూలు ఆంధ్రసారస్వత సమాజ వార్షికోత్సవము 11 వ తేదీన వైభవంగా జరిగినది శ్రీ శ్రీరాములు జడ్జిగారు అధ్యక్షతన సభాధ్యక్షులు కార్యక్రమం ముగిసినప్పుడు, శ్రీ అల్లసాని రామబాధకర్మగారు సైపుణ్యంతో అష్టావధానం చేశారు ఈ సందర్భమున పండితులు పలువురు హాజరైనారు.

తిరుపతి ఫోరం 5 వ వార్షికోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 14: తిరుపతి ఫోరం 5 వ వార్షికోత్సవం మొన్న శ్రీ ఇ. మునుస్వామివాయుడుగారి అధ్యక్షతన జరిగినది శ్రీ యం. బలరాంగారు నివేదిక చదివారు సంయుక్త కార్యదర్శి శ్రీ కృష్ణారావుగారు డా॥ పట్టాభి సీతారామయ్య, ప్రసంగించారు, రాజమన్నారు. ప్రభృతులు పంపిన శుభసందేశాలు చదివి వినిపించారు. పిదప శ్రీ యస్. రఘువాధ అయ్యరు కర్తృత్వ లోటేలో గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ రఘువాధ అయ్యరు ప్రసంగిస్తూ ఇటువంటి సంఘాలు పుండటం ఎంతో అవసరమనీ, రాజకీయాలలోకిళాళ, ప్రజాపక్షాలను, తీర్చగలుగు కృషి చేస్తూ పుండాలనీ అన్నారు వర్గరహిత సమాజ నిర్మాణాన్ని నివురిస్తూ భారత క్షేమంలో ఆధ్యాత్మికచింతకు తావున్నదనీ, దాన్ని నిర్మూలించడం యెంతో కష్టమనీ అన్నారు.

అధ్యక్షులు ఫోరం ఆశయాలను వివరిస్తూ స్థానికంగా పుండే వివిధ వర్గాల ప్రజలను సంఘటితి పరచవలసిన తమ ఆశయమనీ, భావిలో యింకా యీ ఫోరం వృద్ధి చెందగలదనీ అన్నారు.

శ్రీ వి. యస్ వెంకటనారాయణగారి వందనములతో సభ ముగిసినది. రాత్రి, శ్రీ రఘువాధ అయ్యరుగారి గౌరవార్థం శ్రీ మునుస్వామివాయుడుగారు విందు చేశారు.

కీ॥ శే॥ రుక్మిణీ లక్ష్మీపతిగారి చిత్రపటా విష్కరణ

గుంటూరు వైద్యకళాశాలలో

గుంటూరు, ఏప్రిల్ 14: స్థానిక వైద్యకళాశాలలో కీ. శే॥ శ్రీమతి పరుంట రుక్మిణీ లక్ష్మీపతిగారి చిత్రపటం ప్రభుత్వ విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుగారు 10-వ తేదీన ఆవిష్కరించారు దీన్ని శ్రీ కాశారామమోహన శాస్త్రిగారు తయారు చేశారు. పట్టణ మెడికల్ ఆఫీసర్ యోగేశ్వరరావు వైద్యకళాశాలకు బహూకరించారు జిల్లాకలెక్టరు శ్రీ కృష్ణస్వామిగారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ప్రొఫెసరాంతరం డా॥ వి. ఆర్. శర్మగారు చిత్రకారుని ప్రశంసిస్తూ ప్రసంగించారు వైద్యకళాశాల అధ్యక్షులు శ్రీమతి కె. పారిగారు బహుమతి స్వీకరిస్తూ, శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారిని ప్రశంసించారు. రాజకీయ సాంఘికరంగాలలో వీరుగా పని చేసిన వేదలను వివరించారు. శ్రీ వేళరాజా కామయంతిరావుగారు పురజనుల తరఫున తమకృతజ్ఞత తెలిపారు. విద్యామంత్రి శ్రీ కృష్ణారావుగారు ప్రసంగిస్తూ యిలాఅన్నారు।

శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగారి పట్టుదల, ధైర్యసాహసములు అద్వితీయాలు. జాతీయోద్యమంలో పాల్గొని జైలుజీవితంగడిపారు. కాకినాడ పట్టణ డిప్యూటీ కలెక్టరుగను, ఆరోగ్యశాఖ మంత్రిణిగాను ఆమె సమర్థతతో తమ కర్తవ్యం నెరవేర్చారు. జీవితం వైద్య పాఠశాలను కళాశాలగా మార్చడానికి ఆమె కృషి చేశారు. ఆయుర్వేద యునానీ వైద్యశాల అభివృద్ధికి దోర్పడిన కేంద్రపరిశోధనాలయం ఆమె కృషివల్లనే జరిగింది సూతవధ్యవనమును కూడా ఆకాశమంతటికి కృతజ్ఞతా చిహ్నంగా నుండగలదు.

కీ

ప్రధానకేంద్రక రాజా రాఖీపర్వతాలు ఆంధ్ర దేశములో బ్రూక్‌లాండ్ కి వలె విశ్రాంతిపుత్రకు స్థానికులు కావలెను స్వంత అడ్రసుగల పోస్టు కవరులో ఇంగ్లీషులో ఉత్తరం వ్రాయండి. R. S. Vasan, 72. LinghiChetty St,Madras 1

మూర్తి, అవస్మారకం శాశ్వతముగా నివారించును మూర్ఛ వచ్చిన ఈ మందును వాసన చూడగానే వచ్చే తుమ్ముతో 1½ నల్లపురుగు బయటపడును. అంతకో జబ్బు శాశ్వతంగా పోతాను ఇంగ్లీషులో వ్రాయండి Shri 108 Mahatma Sidh Baba, P O Chitrakot, U P

ఇండస్ట్రీస్ & కామర్సు శాఖ

నెలకు రు. 150-10-250 జీతములో డీజిల్ మెకానిక్ మరియు ఫిట్టరు ఉద్యోగములకు 1953 మే నెల 1-వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర వివరములకు స్వంత అడ్రసు గల పోస్టు కవరులో, ఇండస్ట్రియల్ ఇంజనీరు, ఇండస్ట్రియల్ & కామర్సు డిపార్టుమెంటు, మద్రాసు-6కు వ్రాయవలెను.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు

రెండరు నోటీసు

కాకినాడ మునిసిపాలిటీ.

గాంధీజయంతి సందర్భములో మునిసిపల్ బాయిస్ స్కూలులకు కావలసిన ఖర్చుల నిమిత్తము పప్పులు చేయుటకు, కాకినాడ మునిసిపల్ కమీషనరుగారి చే మునిసిపల్ ఆఫీసునందు సీలుచేసిన కవర్లలో రెండరులు 1-5-1953 తేది సాయంత్రము 4-0 గంటలవరకు పెట్టు 1-వ రు. 2-0-0 వంతున కాకినాడ మునిసిపల్ ఖజానాలో చెల్లించి మునిసిపల్ ఇంజనీరు వారి ద్వారా పొందవచ్చును. బయానా మొత్తము రు 125/-లు కూడా చెల్లించవలెను.

కాకినాడ. 41-4-53. } ఆర్ లక్ష్మీపతి, మునిసిపల్ కమీషనరు.

మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం నోటీసు

మద్రాసు థర్మల్ స్టేషనుచే విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుచున్న మద్రాసు సిటీలోనుకి సిటీ శివార్లలోను 16-4-53 తేది మొదలు 33 1/3% విద్యుచ్ఛక్తి తగ్గించబడునని ది 10-4-53 తేది దినపత్రికలలో ప్రభుత్వమువేసిన ప్రకటన వివరయనుక, ఈ కోత అమలు జరుగుటకు దిగువ విధానము ఆలోచించబడునని వాడకపుదారులకు తెలియ చేయడమైనది.

ఈ కోత 1953 జనవరి, ఫిబ్రవరి, మార్చి మూడు నెలల పగటు వాడకము నుండి తెక్కగట్టబడి, తదనుసారము, నెలవారీ 15 యూనిట్లు కలిగి క్రమముగా, కోటా శీర్షకుపై బడు వాడకపు 33 1/3% కోత వర్తింపజేసి అమలు తీసుకొనగల కోటా తెలిసికొను నిమిత్తము ప్రతివాడకము దారులు గత నెలవారీ పగటు వాడకము 1952 డిశంబరు 15, 1953 ఏప్రిల్ 15 తేదీలమధ్య లెక్కించి చేయబడిన మీటరు రీడింగుల ప్రకారము, ఒక మూడు నెలల వాడకము 1/3 అయియుండును. మొదటి నెల, కడపటినెల రీడింగుల మధ్య కాలము మూడు నెలలకన్న ఎక్కువ గాని తక్కువగాని అయినప్పుడు 1952 డిసెంబరు 15, 1953 ఏప్రిల్ 15 మధ్య మొదటి, తుది రీడింగుల మధ్యనున్న రోజుల సంఖ్యనుబట్టి పగటు వాడకము లెక్క గట్టబడును.

ఇండ్లలోను, వ్యాపార సంస్థలలోను కోటాను మించిన వాడకమునుబట్టి, వాడకదారులుగ వర్తించు టారిఫులోట్లకు అదనముగ యూనిటు 1 కు 0-8-0 ల చొప్పున వార్షిక చేయబడును.

పారిశ్రామిక వాడకము దారుల విషయమున, కోటాలు వారములు పద్ధతిని వర్తింపజేయబడును. ఏ వారమునగాని వాడకమున మిగిలిపోయిన కోటా తరువాత వారములకు తీసికొనిపోవుటకు అనుమతింపబడదు. ఏ వారమునగాని అనుమతింపబడిన కోటానుమించి వాడకము జరిగినట్లు కనుబడినచో, సప్లయి కోత్తియబడి అదనపు వాడకము వర్తింపబడగల కోటలు వాటినిమ్ముటకే తిరిగి ఇవ్వబడును.

వాడకము అత్యల్పముగ ఉంచుటకు వాడకముదార్లు డిపార్టుమెంటు వారికి తోడ్పడవలసినదిగ ప్రార్థన.

యస్. యన్ రామచంద్రరావు, మానేజింగ్ డైరెక్టరు/ డిస్ట్రిబ్యూషను, మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం.

కుష్ఠు * బొల్లి

నయగా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యోటలాంతుశ్రీతం జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర క్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

గవోక్వెల్

అన్నిదగ్గులకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి.

క్రీడారంగం:

బ్రిటన్‌లో క్రికెట్‌పై వినోదాలపన్ను రద్దు

లండన్, ఏప్రిలు 14: ఎడిమెచూర్‌లు (వృత్తిగా పెట్టుకోనివారు) పాల్గొనే క్రీడాప్రదర్శనాలమీదనూ, క్రికెటు ప్రదర్శనాలమీదనూ వినోదాలపన్నును రద్దు చేస్తూ బ్రిటిష్ ఖజానామంత్రి బట్లర్ నేడు బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. లాభం కోసం కాకుండా కేవలం క్రీడల వ్యాప్తి, ప్రచారాలకోసం పనిచేసే ఎమెచూర్ క్లబ్బులు, సంఘాలు నడిపే ప్రదర్శనలకు, ఈసౌకర్యం వర్తిస్తుంది. ఇందులో పాల్గొనేవారికి నిర్వాహకులు వ్రతిఫలం ఏమీ ఇవ్వకూడదు.

క్రికెట్ బ్రిటిష్ జాతీయక్రీడల్లో ప్రధానస్థానం వహిస్తున్నది కనుకనూ, కామన్వెల్త్ దేశాలన్నిటికీ కలిపే ముఖ్యబంధాల్లో ఒకటిగా ఉంటున్నదికనుకనూ, పన్నుయాలంగా దానిమీద వచ్చే ఆదాయంకూడా తక్కువగానే ఉన్నందువల్లనూ, క్రికెట్ మీదకూడా

రేడియో

శనివారం, ఏప్రిల్ 18 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (వి) వలె 8 ఆంగ్లమున వా॥ మ॥ 1 మద్రాసు (వి) వలె 1-30 మద్రాసు వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 వనితావాణి

సా॥ 5-30 పాటుమంచి పాంబళిశరావు (గాత్రం) 5-50 ఆనంది రామారావు, వయొలిన్ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6-15 శ్రోతల ఉత్తరాలు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, మా పనుతి (రూపకం) 7-30 కల్పలతి (రి) 8 నారుమంచి సాంబశివరావు (గాత్రం) 8-30 కె. ఆనంది రామారావు వయొలిన్. 9 ఆంగ్లమున వా॥ 9-15 మద్రాసు వలె 9-30 గీత మంజరి (రి) 9-45 శాస్త్రీయ సంగీతం: మహారాజపురం విశ్వనాథయ్యర్ (ఫ్లేట్లనుంచి రికార్డు).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 కార్యక్రమం 7-15 తమిళమున వా॥ 7-30 నడి మంగళం వి. వి. సుబ్రహ్మణ్యం (గాత్రం) 8 ఆంగ్లమునవా॥

మ॥ 1 మహిళామండలి 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (వి) వలె 2-15 పుదుక్కోట ఎస్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 2-45 గానమంజరి (రి) 4 మద్రాసు (వి) వలె

సా॥ 5-30 వీణ జి కృష్ణన్ 6 ఆంగ్లమున వార్తలు 6-15 జి గీత (గాత్రం) 7 తిరుక్కురల్ నుండి పాటలు (రి) 7-15 తమిళమున వార్తలు 7-30 పిల్లప్రయాణపై (తమిళప్రసంగం) 7-45 మద్రాసు (వి) వలె 9 ఆంగ్లమున వార్తలు 9-45 గోపాల కృష్ణ భారతి కృతులు. పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానం (రి) 7-30 బాలానందం 8 మద్రాసు (ఎ) వలె

మ॥ 1 టి సూర్యకుమారి (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమాలిక (రి) 1-50 తెలుగున వా॥ 2 వీణ విలయ విద్యాంసుడు 2-15 పిల్లల కార్యక్రమం (తమిళం) 4 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం) పాశ్చాత్యసంగీతం (రి).

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-15 శేరమూర్ సోదరుల నాదస్వరం 6-30 గ్రామస్థుల కార్యక్రమం రూపమతి (రూపకం) 7-30 కొండివారితో వాదించుట (ప్రసంగం) 7-45 సంగీతఉత్సవం 9 మద్రాసు (ఎ) వలె 9-30 అనంతలక్ష్మి శిరగోపక్ (రి) 9-45 మహారాజపురం విశ్వనాథయ్యర్ (గాత్రం) ఢిల్లీనుంచిరికార్డు

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 ఎమ్ వి పంపత్కుమార్, (గాత్రం) 7-45 భజనగోష్ఠి 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు, 8-30 కిషన్ లాల్, తుమ్రీ ఘజల్, 8-45 పరస్వతీఅయ్యర్. ఖయాల్ అజా పరీ, 9-5 ఘయూజ్ హుసేన్ (పారంగి),

మ॥ 12-30 గీత్, దాద్రా 12-50 మరాఠీలో వార్తలు, 1 ఘజల్ (రి), 1-10 గీతాలాపం (రి), 1-30 ఎమ్ యస్. సుబ్బులక్ష్మి (రి), 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం, 6 కిషన్‌లాల్ దాద్రా 6-10 స్థానిక ప్రకటనలు 6-15 టి. ఆర్ మహాదేవన్ (గాత్రం), 6-45 గ్రామసీమ, 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ, 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు, 8-15 ప్రాచీన భారతి నాటకరంగము (ప్రసంగం), 8-30 కిషన్‌లాల్ తుమ్రీ, 8-40 పరస్వతీఅయ్యర్, ఖయాల్, 9 ఆంగ్లమున వార్తలు, 9-15 ఘయూజ్ హుస్సేన్ పారంగి 9 30 కిషన్‌లాల్ తుమ్రీ ఘజల్, 9-45 శాస్త్రీయ సంగీతం మహారాజపురం విశ్వనాథయ్యర్ (గాత్రం).

దేశంలో న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి

మధ్యప్రదేశ్‌కు భారతప్రభుత్వ ఋణం

నాగపూరు, ఏప్రిల్ 14. మధ్యప్రదేశ్ ప్రభుత్వ న్యూస్ ప్రింటు ప్రాజెక్టు నిర్వహణకు (పత్రికల కాగితం ఉత్పత్తి ప్రాజెక్టు) భారత ప్రభుత్వం యిచ్చవలిచిన ఋణంలో కొంత భాగమును అదనగా 34 లక్షల రూపాయలను ఋణంగా యివ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించారు.

పంచవర్ష ప్రణాళికలో అంతర్భాగమైన ఈ ప్రాజెక్టును 6 కోట్లు కర్చవుతుంది ఇంతవరకు ఈ ప్రాజెక్టుకు భారత ప్రభుత్వం వారు సుమధ్యప్రదేశ్‌కు ఋణంగా 98 లక్షల రూపాయలు యిచ్చారు పంచవర్ష ప్రణాళికక్రింద భారత ప్రభుత్వమునుంచి మధ్యప్రదేశ్‌కు ముట్టే 12 కోట్ల రూపాయిల పథకం లో రాష్ట్రీయప్రభుత్వం రెండుకోట్ల రూపాయల న్యూస్ ప్రింట్ ప్రాజెక్టుకు ప్రత్యేకిస్తుంది

ఢిల్లీలో గత వారాంతమున మధ్యప్రదేశ్ ప్రతినిధులు, కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, ప్లానింగ్ కమిషను ప్రతినిధులు సమావేశమై జరిపిన చర్చల మూలకంగా ఈ 34 లక్షల రూపాయలు ఋణంగా యివ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది కమిషను పక్షమున శ్రీ ఎస్. వి. రామమూర్తి గారు గతిమాసం ప్రాజెక్టు తనిఖీ చేశారు.

విసోదాలపన్ను రద్దుచేయటం జరుగుతున్నదని బట్లర్ తెలియజేశారు

ఆగాఖాన్ హాకీ సెమిఫైనల్సుకు తాతా క్లబ్

బొంబాయి, ఏప్రిల్ 15 ఇక్కడ జరుగుతున్న ఆగాఖాన్ హాకీ టూర్నమెంటులో తాతా స్పోర్ట్స్ క్లబ్ నేడు యంగ్ స్పోర్ట్స్ (బొంబాయి) జట్టును ఓడించి క్వార్టరుఫైనల్సులో ప్రవేశించింది (2-1) వరసగా మూడు సంవత్సరాలనుంచీ తన ప్రత్యర్థులు పాకిస్తున్న తాతా స్పోర్ట్స్ క్లబ్ జట్టు యంగ్ స్పోర్ట్స్ క్లబ్ జట్టును ఓడించటానికి చాలాకష్టపడవలసి వచ్చింది. మొదటి గోలును యంగ్ స్పోర్ట్స్ వేశారు. తాతా తరఫున 2 గోలును కీసుకూ చేశాడు.

రైల్వే క్రికెట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 యిక్కడ జరుగుతున్న రైల్వేల క్రికెట్ పైనల్సులో ఈశాన్య రైల్వే రైల్వే మొదటి ఇన్నింగ్సులో వార్టర్స్ రైల్వేమీద 382 పరుగులు ఎక్కువగా సంపాదించింది. సెంట్రల్ రైల్వే 466 పరుగులు చేయగా, వార్టర్సు రైల్వే 84 పరుగులకే పూర్తిగా అవుటయింది.

వార్టర్సు రెండవ ఇన్నింగ్సును మొదలు పెట్టి ఆట ముగింపు వేళకు వికెట్ నష్టంలేకుండా 6 పరుగులు చేసింది

సెంట్రల్ జట్టులో రఘుబీర్ సింగ్ 185 పరుగులు చేశాడు.

ఈజిప్టు క్యాప్టన్ జట్టు బ్రిటిష్ పర్యటన

లండన్, ఏప్రిల్ 12 వచ్చే అక్టోబరులో ఆక్సఫర్డ్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలతో టోర్నీ చేసేందుకు కైరో యూనివర్సిటీ క్యాప్టన్ రాకెట్స్ జట్టు ఒకటి రాబోతున్నది. పాకిస్తాన్ ప్రతినిధి హుసేనీఖాన్ వచ్చేవరకూ ప్రపంచ చాంపియన్‌గావున్న ఈజిప్టు ఆటగాడు మహమ్మద్ కరీం ఈ పర్యటనను ఏర్పాటుచేస్తున్నాడు.

మైసూరు టెన్నిస్

బెంగుళూరు, ఏప్రిల్ 15: నేటి సాయంత్రం ఇక్కడ కారింగ్ జిమ్‌ఖానా టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయినవి సింగిల్స్‌లో కృష్ణన్, రామనాథన్, శేషాద్రి, విష్ణు మోహన్, ఉదయకుమార్ ప్రభృతులు 28 మంది, స్త్రీల సింగిల్సులో 7గురు పోటీ చేస్తున్నారు.

నేడు మూడు పురుషుల సింగిల్స్, ఒక జూనియర్ సింగిల్స్ తొలిరౌండ్ల పోటీలు జరిగినవి.

మదనపల్లిలో క్రికెట్ క్లబ్

మదనపల్లి, ఏప్రిల్ 14: నిన్న ఇక్కడి క్రికెట్ క్రీడాభిమానులు కలిసి మదనపల్లి క్రికెట్ క్లబ్ స్థాపించారు. తొలి ఆటలో మద్రాసు ఇన్యాం జట్టు ప్రభాకర్ జట్టును 26 పరుగుల తేడాలో ఓడించింది ప్రభాకర్ జట్టు 89 (ప్రభాకర్ 52, సిద్దయ్య 14 పరుగులకు 4 వికెట్లు, వరసింగరావు 17 పరుగులకు 3 వికెట్లు) మద్రాసు ఇన్యాం జట్టు 125 (శేషగిరిరావు 45, ప్రభాకర్ 29 పరుగులకు 5 వికెట్లు, సంపత్ 28 పరుగులకు 3 వికెట్లు).

రాజమండ్రి అల్యూమినియం పరిశ్రమ

మంత్రి పట్టాభి రామారావు గారికి విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 14: మద్రాసు ప్రభుత్వ ప్రాథమికోద్ధరణ శాఖా మంత్రి ఎస్ వి పి. పట్టాభి రామారావుగారు, మొన్న ఇక్కడికి వచ్చిన సందర్భంలో, రాజమండ్రి అల్యూమినియం కార్మికుల సాంఘికక్షేమ రంగం అపోజిషనేషనల్ వారి తరఫున వారికి వినతిపత్రం సమర్పించబడినది. ఆ సందర్భంలో పథకు యేర్పాటయినది. అపోజిషనేషనల్ అధ్యక్షులు నప్పా అప్పలస్వామిగారు పథకు ప్రారంభించారు అపోజిషనేషనల్ సంయుక్త కార్యదర్శి కోటంశెట్టి వరసింహారావుగారు వినతిపత్రం చదివినివినిపించారు అందులో రాజమండ్రి అల్యూమినియం పరిశ్రమ దుర్భరస్థితిలోనున్న యిబ్బందులను గురించి మంత్రిగారి కిలా తెలియజేశారు

"గత 50 సంవత్సరముల నుండి యీ పరిశ్రమ రాజమహేంద్రవరమున కృషి పరిశ్రమగా వర్ధిల్లుతున్నది సుమారు 5 వేల మంది యీ పరిశ్రమను ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారు. ముడి సరకు సప్లయికాని రోజుల్లో ప్రభుత్వంవారు, 45, 46 సంవత్సరములలో కోటా రూపమున ముడిసరకులు సప్లయి చేసినందుకు మా సంఘంవారు కృతజ్ఞులు కాని 1946 నుండి యీ పరిశ్రమకు అగచాట్లు ప్రారంభమైనవి. ఇక్కడ టార్పస్ వారుపరిశ్రమకు వచ్చిన ప్రత్యర్థులాభాలపైగాక, లాభాల అంచనాలపై పన్ను విధిస్తున్నారు. ఆ పద్ధతిని విరమించి, కనీసము, కాకినాడ పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వారి తీర్పులను మాకు అందజేసినయెడల, వాటిని ఆధారంగా తీసుకొని, 80 సంవత్సరములనుండి చెలరేగుచున్న ఇప్పుడు గూడా చెల్లించుటకు అవకాశముండును

అల్యూమినియం పరిశ్రమ గృహపరిశ్రమ, స్త్రీపురుష వివక్షత లేకుండా, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ యీ పరిశ్రమలో పనిచేస్తున్నారు అట్టి యీ పరిశ్రమకు ఫ్యాక్టరీ చట్టము వర్తింపజేసి, నిబంధనలను తుచ. తప్పకుండా అన్వయింపజేసినందువల్ల అనేక యిబ్బందులు కలగుచున్నవి వీటితోడు సుపిరియర్ లైసెన్సులు పరిశ్రమకు గోరుచుట్టు పైలోకటపోటులవలె వేధిస్తున్నవి ఈ కారణా లన్నింటివల్ల క్షీణించిన పరిశ్రమకు మీరు సహాయపడి ఉద్ధరించాలి"

ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం మంత్రిగారు పలుమారు పోతరాజుగారి కంపెనీలో పనిజరుగు విధానాన్ని పరిశీలించారు మంత్రిగారు యీ గృహపరిశ్రమకుతగు సహాయం చేస్తామని వాగ్దానంచేశారు.

కృష్ణా డివిజనల్ ఇంజనీరు బదిలీ

ప్రభుత్వానికి జిల్లాబోర్డు అభ్యర్థన

బందరు, ఏప్రిల్ 12: కృష్ణాజిల్లా బోర్డువారు, నిన్న హాయంకాలం, బోర్డు అధ్యక్షులు కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతన సమావేశమై కృష్ణా హైవేస్ డివిజనల్ ఇంజనీరు కె ఎస్ కృష్ణగారిని, మరొకచోటికి వెంటనే బదిలీచేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానంచేశారు.

అధ్యక్షులు వెంకటరత్నంగారు యీ తీర్మానం ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు

"కె ఎస్. కృష్ణాగారు, కృష్ణాజిల్లా హైవేస్ ఇంజనీరుగా వచ్చినదిలగాయతూ, జిల్లా బోర్డు పనులన్నియూ ఆపబడెనని, ఇంజనీరింగు పనులకు సంబంధించి వంతివరకూ, బోర్డువారితో సహకరించుటలేదని, అందువల్ల, ఆయనపై బోర్డువారికి విశ్వాసములేదని ఆయనను వెంటనే బదిలీచేసి, మరొక ఇంజనీరును నియమించాలని తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు"

తివిశాలూకా మూచిపూడి, అయినంపూడి రోడ్డుపై భీమునిదిశాల్వపై వంతెన నిర్మాణమునకు పరిసర గ్రామస్థులు ¼ వంతు భరించేపద్ధతిమీద 185 వేల రు॥ అంచనా మంజూరు చేశారు కుంచ, తిరువూరు, విస్సన్నపేట హరిజనబాలుర హాస్టళ్లకు, తిలా 200/-ల చొప్పున దిన్నపేట తిరువూరు హరిజనబాలికల హాస్టళ్లకు 150/-ల చొప్పున నిరాశ్రయులు మంజూరుచేశారు

కె జి బి డి కాలువ కొన్నేరు, నూజివీడు కాలువ కొన్నేరు మల్లవల్లి గ్రామములలోని ప్రాథమిక ఉన్నతి పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా మార్చుటకు నిర్ణయించారు (స్వ. వి)

భీమునిపట్నం ప్రొహిబిషన్ గార్డుకు శిక్ష

భీమునిపట్నం, ఏప్రిల్ 14: భీమునిపట్నం ప్రొహిబిషన్ గార్డు అయిన యస్. భూమయ్యశాయంకు శ్రీగిరట్లుగా యిదివరలో భీమునిపట్నం పోలీసువారు కేసు పెట్టినారు పదిరు కేసులో ముద్దాయి శ్రీగిరట్లుగా రుజువు అగుట చే భీమునిపట్నం సబ్ జడ్జి పిటి శ్రీ భిగీరథరావుగారు యీ నెల 7 వ తారీకున ముద్దాయికి పదిరోజుల కఠిన శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. (స్వ. వి.)

గ్రంథాలయోద్యమం సాంఘికోద్యమం కావాలి

నెల్లూరుమండల గ్రంథాలయ మహాసభలో బెజవాడ గోపాలరెడ్డిగారి ఉద్బోధ

నెల్లూరు, ఏప్రిల్ 18 "దేశంలో విద్య నేర్చుకోవాలనే కోరిక ఎక్కువవుతున్నది. ఇట్టివసయంలో పక్రమపద్ధతులలో ప్రతిభ్యక్తి విజ్ఞానం అందించడమే గ్రంథాలయోద్యమం యొక్క ప్రధానాశయంగా వుండాలి విద్యార్థులు, వయోవృద్ధులు అవసరదుర్వ్యసనాలకు లోనుకాకుండా ప్రగతిపథములకు అలవరచుకోవాలి" అని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొవాన్సలర్ బెజవాడ గోపాలరెడ్డిగారు నెల్లూరు మండల గ్రంథాలయ మహాసభను ప్రారంభించుతూ ఈ నెల 12-వ తేదీన అన్నారు. నెల్లూరు పురమందిరంలో జరిగిన ఈ సభకు దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. మండల గ్రంథాలయ సంఘం సహాయకార్యదర్శి కాళహస్తి లక్ష్మీకాంతకర్మగారు వార్షిక నివేదిక సమర్పించారు

మల్లిపాడు సూరిగారి ప్రార్థనతో సభా కార్యక్రమం ప్రారంభమైంది గోపాలరెడ్డిగారు మహాసభను ప్రారంభిస్తూ గ్రంథాలయోద్యమం తిమిళనాడులలో కంటే తెలుగు జిల్లాలలోనే ఎక్కువ వ్యాప్తిలో నున్నదన్నారు గ్రంథాలయ సేవను సార్వత్రిక విజ్ఞాన సేవ యనుటకంటె సాంఘిక సేవయనడం సమంజసమన్నారు. తెలుగు పుస్తకాల ధరలు ఎక్కువగా వున్నందువల్ల ప్రతి గ్రంథాలయం ప్రతి గ్రంథాన్ని కొనే అవకాశంలేక గ్రంథాలయోద్యమానికి ఆటంకంగా వున్నదని గోపాలరెడ్డిగారు వివరించారు పూర్వగ్రంథాలను గురించి ముచ్చటిస్తూ ఆ గ్రంథాలు ఆనాటి కవితారీతులు మొదలయినవాటిని తెలియజేస్తున్నవేగాని ఆయాకాలంలోనిసాంఘిక పరిస్థితులు, ప్రజల కట్టుబాట్లు మొదలయినవాటిని యెక్కువగా తెలియ చేయడం లేదన్నారు.

మద్రాసు పౌరగ్రంథాలయ చట్టం గురించి ప్రస్తావిస్తూ గ్రంథాలయాల నిర్వహణకు కావలసిన డబ్బు కొరకు ప్రభుత్వంమీద ఆధారపడడం కన్నా ఆయా గ్రామాలలో పన్నులద్వారా సమకూర్చుకోవడం మంచిదనీ, ఈ పన్నులద్వారా గ్రంథాలయాలకు పుష్కలంగా డబ్బు సమకూర్చవచ్చునని తాను నమ్మానని చెప్పారు. నెల్లూరుమండల గ్రంథాలయ సంఘం తిరుపతి సేకరించబడుతున్న "గ్రంథాలయాల పంక్తి ప్రదర్శిత్ర" విషయంలో రచయితలు ఈసంఘంవారితో సహకరించి ఉద్యమాన్ని జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తిచేశారు. తమ ఉపన్యాసం ముగిస్తూ తాను ఉద్యమంలో చాలాకాలంనుంచి కృషిచేస్తున్న పాతూరి నాగభూషణంగారితో అందరూ సహకరించాలని గోపాలరెడ్డిగారు అర్థించారు.

తదనంతరం ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణంగారు మహాసభలో ప్రసంగిస్తూ గ్రంథాలయాలు పక్రమంగా నిర్వహించబడి వాటివల్ల ప్రజలకు వివిధోపయోగాలు కలగాలంటే ప్రచారము చాలా అవసరమన్నారు గ్రంథాల విషయాలను గ్రంథాలయ నిర్వాహకులు ఆయా గ్రంథాలయ సంఘాల పక్షులకు వివరంగా తెలియజేయడ మవసరమన్నారు విదేశాలలో గ్రంథాలయాల నిర్వహణకు మనదేశంలో గ్రంథాలయాల నిర్వహణకుగల తేడాలు విషయంగా వెబుతూ విదేశాలలో గ్రంథాలయాలకు ప్రభుత్వసహకారంపూర్తిగా లభిస్తున్నదన్నారు, గ్రంథాలయ నిర్వహణకు సంబంధించిన సాంకేతికశాస్త్రగ్రంథాలు ఇంగ్లీషులో వున్నవేగాని, తెలుగులో లేవంటూ గ్రంథాలయ కార్యకర్తలకు శిక్షణ చాలా అవసరమన్నారు. గ్రంథాలయాల నిర్వహణకు ప్రభుత్వ సహకారం పుష్కలంగా లభించడం లేదంటూ గ్రంథాలయాల తరఫున మహాకవుల వర్ధంతులు, జయంత్యుత్సవాలు జరిగే సందర్భంలో ఆయా కవుల గ్రంథాల ప్రదర్శనం కూడా యేర్పాటుచేయడ మవసరమని వాగభూషణంగారు తమ ప్రసంగంలో అన్నారు

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షత వహించిన దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు.

గ్రంథవిక్రేతలకు యీగ్రంథాలయోద్యమంచాలా ప్రయోజనకారి ఏవుస్తకం మంచిదో యే పుస్తకం చెడ్డదో పూర్తిగా తెలుసుకుని గ్రంథాలు తెప్పించుకొనడానికి గ్రంథాలయోద్యమం ఉపకరిస్తుంది ఒక గ్రంథాలయంలో వుండే ఎక్కువ ప్రతులను మరొక గ్రంథాలయానికి పంపించే పద్ధతి మంచిదికాదు.

తిరువాళ్ళ విశ్వవిద్యాలయ గ్రంథాలయాలలో డిగ్రీలున్న వారికిమాత్రమే గ్రంథాలిచ్చే పద్ధతిని రెడ్డిగారు విమర్శించారు. గ్రంథాలయాలలోని గ్రంథాల విషయంలో తగినంత జాగ్రత్త గావుండాలనీ, శిక్షణ పొందినవారిని మాత్రమే గ్రంథాలయవిద్యానిపుణులుగా నియమించడం మంచిదనీ కూడా రెడ్డిగారు తమ ప్రసంగంలో వివరించారు

తదనంతరం నెల్లూరు లోకల్ లైబ్రరీ అధారిటీ చెయిర్మన్ శ్రీ పి. సుబ్బారెడ్డి, శ్రీయుతులు పీపాల పిచ్చయ్యశాస్త్రి, గాదంశెట్టి శ్రీరాములు గారలు గ్రంథాలయోద్యమం గురించి వివరంగా వుపన్యసించారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, బెజవాడ రామచంద్రారెడ్డి, గోపరాజు రామచంద్రరావు, విద్యాశాఖామంత్రి ఎస్ వి, కృష్ణారావుగారలు పంపిన సందేశాలు సభలో చదువబడినవి.

తీర్మానాలు

మహాసభలో ఈక్రింది తీర్మానాలను ఆమోదించారు.

ఆంధ్ర రాష్ట్రం సిద్ధించి అవస్యమైన త్యాగముచేసిన కీ॥ శే॥ పొట్టి శ్రీరాములుగారికి మహాసభవారు తోహోదు లర్పిస్తున్నారు. 1952-53 వ సంవత్సరములో ప్రభుత్వమువారు గ్రంథాలయమునకిచ్చిన బిరాళాలు స్వల్పంగా వున్నందులకు సభవారు తమ విచారములను వెలిబుచ్చుతున్నారు ఇకపైన ప్రతి గ్రంథాలయము ఐదు సంవత్సరమువకయ్యే ఖర్చు తగ్గుతుల్లో కనీసం పగభాగమును ప్రభుత్వముగాని లోకల్ లైబ్రరీ అధారిటీ వారు గానీ భరించుటవసరమని ఈ సభవారు భావించుతున్నారు. లోకల్ లైబ్రరీ అధారిటీలు యిదివరకు గ్రంథాలయాలు ఉన్నచోట్ల క్రొత్త గ్రంథాలయాలు స్థాపించుటకంటె ఇంతకు ముందు పని చేస్తున్న గ్రంథాలయాలను ఉపయోగించుకొనుట హెచ్చు ప్రయోజన కరమని యీసభవారు అభిప్రాయ పడుతున్నారు మదరాసు పౌర గ్రంథాలయ చట్టంలోని లోపములను పరిహరించుటకై ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘంవారు పదే పదే చేసిన సూచనల ఆధారంపై దీనిని పూర్తిగా పరిశీలించుటకు, నిబంధనావళిని మార్చుటకు త్వరలో ఏర్పడబోవు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమైన కేంద్ర సహాయపడినదిగ యీ మహాసభవారు కోరుతున్నారు. నెల్లూరు మండలములోని గ్రంథాలయములు, పక్షశాలయములు, వయోజన విద్యా మందిరములు గ్రామ పంచాయితీల జిల్లాబోర్డు, మునిసిపాలిటీలు ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘంలోను తద్వారా నెల్లూరు మండల గ్రంథాలయ సంఘములోను సభ్యులుగా చేరి గ్రంథాలయ సర్వస్వమును తెప్పించవలసినదిగా ఈ సభవారభ్యర్థించుచున్నారు గ్రంథాలయ ఉద్యమం చక్కగా జరగడానికి గాను ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘమువారు తలపెట్టిన వసంతోత్సవాలను 1953 మే, జూన్ నెలలలో నెల్లూరు మండలమున పూర్తిగా జరుపుటవసరమని ఈ సభవారభిప్రాయ పడుతున్నారు ఆంధ్ర గ్రంథములు, రెండవ, మూడవ జాబితాలను గ్రంథాలయ పట్టికలను వీలైనంత త్వరలో ప్రచురించుటకును, గ్రంథ భాండాగారాలకు శిక్షణ తరగతుల ఏర్పాటుచేసి నడుపుటకును యీ మహాసభవారు ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘమువారిని కోరుతున్నారు నెల్లూరు మండల గ్రంథాలయ సంఘమువారు తయారుచేస్తున్న మండల గ్రంథాలయముల పంక్తి ప్రదర్శితలో చేర్చుటకు కావలసిన సమాచారమును అందచేయు విషయమై శ్రద్ధ వహించవలసినదిగ నెల్లూరు మండలంలోని గ్రంథాలయ పక్షాలయముల వారినీ సభవారు హెచ్చరించుతున్నారు సంచార గ్రంథాలయ ఉద్యమమునకు సహాయభూతంగా గ్రంథాలయములనుండి చదువరులకు చదువరులనుండి గ్రంథాలయములకు సంపు పుస్తకములమీద రిజిస్ట్రేషన్

మైసూరులో 4 క్రొత్త ప్రాజెక్టులు

శ్రీ కొంగరి రామమూర్తి కమిటీ సిఫారు

పెన్నారు - కుముద్వతీ స్కీముకూడా ఒకటి

మైసూరు, ఏప్రిల్ 14 సుమారు 68 లక్షల రూపాయల ఖర్చుతో మైసూరురాష్ట్రంలో నాలుగు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీ రామమూర్తి కమిటీ సిఫార్సు చేసింది

ఈ స్కీములలో దు కి లక్షల ఖర్చుతో పెన్నార్-కుముద్వతీనదుల పొరుదలక్రింద చెరువుల మరమ్మత్తును, కాలికి కాలవలను కట్టు కాల్వలను త్రవ్వించడంకూడా చేరివుంది

పెన్నారు - కుముద్వతీ నదులు మైసూరు సంస్థానంలో పేపుట్టుతాయి

ఇప్పుడు అనంతపురం జిల్లాలో హిందూపురంవద్ద పెన్నార్ - కుముద్వతీ ప్రాజెక్టు పని జరుగుతూవుంది

మైసూరులో అన్న సత్యాగ్రహం ముగింపు

మైసూరులో ఆహారధాన్యాల వెలలు తగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ 57 రోజులుగా జరుగుతూవున్న అన్న సత్యాగ్రహం విన్నటితో ముగిసింది

ఆహారధాన్యాలకు తమంతట తాము తగ్గదల నూచనలు కనబడుతూ రావడం వల్లను, బియ్యము, రాగులు విరివిగా మార్కెట్లలో దొరకడంవల్లను సత్యాగ్రహ శిబిరం వారికి బలం తగ్గుతూ వచ్చి ప్రజాదరణకూడా పోతూ వచ్చింది దీనితో సత్యాగ్రహాన్ని ఆపివేశారు.

ప్రభుత్వంవారు ఒకటి రెండు రోజుల్లో ఆహారధాన్యాల వెలలు తగ్గించకపోతే మరల సత్యాగ్రహం ప్రారంభిస్తామని నిన్నటి బహిరంగ సభలో తెలియజేశారు.

మైసూరేతర విద్యార్థులకు డబుల్ ఫీజు రద్దు

మైసూరు సంస్థానంలోని మెడికల్ ఇంజనీరింగ్ మొదలైన వృత్తి విద్యా సంస్థలలో మైసూరు సంస్థానానికి చెందని విద్యార్థులకు యింతవరకూ విధించబడుతూవుండిన డబుల్ ఫీజు పద్ధతిని వచ్చే యేడాదినుంచీ రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ విద్యార్థులు మైసూరు సంస్థానం విద్యార్థులతోపాటే ప్రభుత్వ విద్యార్థి వేతనాలకూ, రిజిస్ట్రేషన్ తగ్గించబడే విధానాలకూ సమానార్హత కలిగివుంటారనికూడా ఈ ప్రభుత్వాజ్ఞ తెల్పుతున్నది

ఆడపిల్లలకు అర్ట్సు, సైన్సు కళాశాలల్లో ఇదివరకు యిస్తూవుండిన ఫీజు తగ్గింపు రద్దయితీనే ప్రభుత్వం రద్దు చేసింది ఆడపిల్లలుకూడా అన్ని కళాశాలల్లోనూ ఇకముందు పురుషులతో పాటు పూర్తిరేటు కట్టుకోవాలి

మైసూరు మహారాజావారి ఆస్తులపై పన్ను

మైసూరు మహారాజావారి స్వంత ఆస్తులపైకూడ పారమార్థ ప్రజలందరికీ విధించబడే పన్నులను విధించాలని శాసనం చేయబోయే బిల్లు జూన్ 15 తేదీన సమావేశమయ్యే మైసూరు శాసన సభలో ప్రవేశపెట్టబడుతుంది

మైసూరు, బెంగుళూరు నగరాల్లో గల రాజవంశీకులు మాత్రం ఈ బిల్లు క్రింద రాకుండా రక్షణ యివ్వబడుతుందని తెలిసింది

మైసూరు ఇనాం బిల్లు: సెలెక్టు కమిటీకి అప్పగింత

మైసూరు శాసనసభలో ప్రవేశపెట్టబడిన ఇనాం రద్దు బిల్లును ఉభయ శాసనసభల సెలెక్టు కమిటీకి అప్పగించారు

జూన్ 15 తేదీన మరల సమావేశం కాబోయే శాసనసభలో యిది చర్చకు వస్తుంది (స్వ వి)

మదరాసు, ఏప్రిల్ 15: శ్రీ వి కె రావు ఐ సి ఎస్‌ను పబ్లిక్ (ఆంధ్రాస్టేట్సు) డిపార్టుమెంటు డిప్యూటీ కార్యదర్శిగ నియమించారు.

శ్రీ పి ఎల్ శివరాం ఐ ఎ ఎస్‌ను గుంటూరులో ట్రయినింగు పూర్తి అయినతర్వాత విజయనగరంలో అసిస్టెంటు కలెక్టరుగ నియమించారు

శ్రీ వి సుందరశర్మ ఐ ఎ ఎస్‌ను ట్రయినింగు అనంతరం శ్రీ ఎస్ కృష్ణస్వామి ఐ ఎ ఎస్ పాలకొండలో అసిస్టెంటు కలెక్టరుగ నియమించారు

శ్రీ ఎస్ మూర్తి చీఫ్ అకౌంటెంటు ఆంధ్రాపవర్ సిస్టంకు చీఫ్ అకౌంటెంటుగ నియమించారు

శ్రీ ఎ కె పి వెంకటరాజు కోయంబత్తూరులో అడిషనల్ డిస్ట్రిక్టు అండ్ సెషన్సు జడ్జిగ నియమించారు

శ్రీ కె పాంబశివరావు కాయకూరు శ్రీ ఆర్ రామకృష్ణయ్య స్థానే విజయనగరం ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్‌కు సభ్యుడుగ నియమించారు,

శ్రీ కె పాంబశివరావు స్థానే శ్రీ పి జి రంగబాబ్యమును గుంటూరు జనరల్ డ్యూటీ డిప్యూటీ కలెక్టరుగ నియమించారు.

నూజవీడు తిరువూరు తాలూకాల్లో మామిడి తోటలకు నష్టం

విపరీతమైన గాలిదుమారం ఫలితంగా

నూజవీడు, ఏప్రిల్ 18 మొన్న 10 వ తేదీ రాత్రి 7½ గంటలప్పుడు వచ్చిన పెద్దగాలి దుమారంవల్ల, నూజవీడు, తిరువూరు తాలూకాల్లోని మామిడితోటల్లో కాయ పూర్తిగా రాలిపోయింది

నూజవీడుతాలూకాలో పట్టి గాలి దుమారం మాత్రమే కాని తిరువూరు తాలూకాలో పెద్ద వడగళ్ళవాన కూడా కురిసింది.

ఈ యేడు కాచినంతకాపు యిదివరకు ఎన్నడూ కాయలేదు తీరా కాయ తయారయ్యే అదునులో, యీ పెనుగాలివచ్చి అంతా తుడిచిపెట్టడం చాలా విషాదకరమైన విషయం వర్షాభావంవల్లపంటలు పోయి జనబాధలు పడుతున్న రైతులకు మామిడితోటలు కూడా చేతికి రాకపోవడం గోరుచుట్టు పైరోకటి పోటెత్తినట్లు

రాలిపోయిన పచ్చికాయలు ఏరుకొనివచ్చి బజార్లలో రూపులుగా పోసి పంద అర్ధరూపాయి, అంతకు తక్కువగా కూడా అమ్ముకొంటున్నారు కాని మరీ పచ్చికాయ ఎవరుకు పనికి రానందున అట్టే అమ్ముడు పోవడం లేదు

మర్లపాలెంలో పిడుగుపాటు

నూజవీడు, ఏప్రిల్ 18 క్రితం బుధవారంనాటి రాత్రి తిరువూరు తాలూకా మర్లపాలెం గ్రామంలో ఉరుములు మెరుపులతో పెద్దవాన కురిసింది. కొండా అంజయ్యగారి కొట్టంపై పిడుగుపడి, ఒకఆవు, కోడె దూడ చనిపోయినవి పొలుపితీసడానికి ఆ సమయంలో అక్కడ ఉన్న అంజయ్యగారి భార్యకు స్పృహతప్పి పడి ప్రథమచికిత్సచేయగా తెలివి వచ్చిపడిగాని, స్వస్థత చేకూరనందున ఆమెను రమణక్కపేట ఆస్పత్రిలో చేర్చారు (స్వ వి)

చిత్తూరుతాలూకాలో తీవ్రక్షామం

తాలూకా రైతుసంఘ ఆర్గనైజర్ల విజ్ఞప్తి

చిత్తూరు, ఏప్రిల్ 14 తాలూకాలోని తీవ్రక్షామ పరిస్థితులపై రైతు సంఘ ఆర్గనైజర్లు సూర్యనారాయణ మూర్తి, నాయుడుగార్లు యిలాప్రకటిస్తున్నారు

"ఈ తాలూకాలో కొన్ని గ్రామాలలో పంటలు బాగా పాడైన రెండు నాల పంటకన్న ఎక్కువపండలేదు నూనెలు లోతుతీయించుకు కొందుకు దరఖాస్తులు పెట్టుకున్నా, అప్పులు మంజూరు కావడములేదు రైతులు తమ సర్వస్వం అమ్మేశారు. కొన్ని గ్రామాలనుంచి కుటుంబాలు మైసూరు ప్రాంతానికి వలసవెళ్ళాయి. హరిజన కుటుంబాలస్థితి మరీ అధ్వాన్నంగా వున్నది ఈ పరిస్థితిలో తిస్తులు, పెన్షనులు, జనూర్లకు పూనుకున్నారు త్రాగునీరుకూడా దుర్లభమైనది

కనుక రెండు నాల పంటకంటె మించనిగ్రామాలలో గంజికేంద్రాలు స్థాపించాలి తిస్తురిమినహా యిప్పించి, ఋణాలు మంజూరుచేయాలి. కరువు పనులు ప్రారంభించాలి"

హైదరాబాదులోమంచినీటిఎద్దడి

హైదరాబాదు, ఏప్రిల్ 14 వేసవి రోజులు దగ్గరకు రానురాను దినదినానికి ఎండలు ఎక్కువై సంస్థానంలో చాలాచోట ప్రజలు త్రాగు నీటికి చాలా తిప్పలు పడుతున్న వార్తలు వస్తున్నాయి. మరీ కొన్నిచోట్ల ఈ మంచినీటి కొటకం మహా భారంగా కనబడుతున్నది

ఈ నీట కొటక నివారణకోసం ఉన్న మార్గములను ఇంకా లోతు తీయించడానికిన్ని, కొత్తవాటిని తవ్వడానికిన్ని ప్రభుత్వం వారూ, జిల్లా బోర్డుల వారుకూడ పెద్దపెద్ద మొత్తాలు మంజూరు చేశారు

వరంగలులో పురపాలక సంఘం వారు ఊళ్ళోని నూతులయందలి పూడికను స్వయంగా తీయించారు కొన్ని నూతులను లోతుగా తవ్వించారు ఇందు మూలంగా అక్కడ మంచినీటి కొటకం కొంతకుకొంత తగ్గింది

కొత్తగూడెంలో ఈ నీటి కొటకం మూడు రోజులనుంచీ మరీ దారుణంగా పరిణమించింది చెరువులూ, వల్లాలూ పూర్తిగా ఎండిపోయాయి ప్రజలందరూ బొగ్గు గనుల్లోని నీటి పప్లయి మీదనే ఆధార పడ్డారు. కాని ఆ పప్లయి చాలా పరిమితంగా ఉంది

కరీంనగరులోకూడ మంచి నీటికి ఇదే అవస్థగా ఉంది బోరంగా బాదులో కూడ ఇది ప్రత్యేకాని, పుణ్యాత్ముడు నిజాముగారు తమ తోటలోని బ్రహ్మాండమైన బావినుండి ప్రతి దినమూ లక్ష గ్యాలన్లనీరు ఎప్లయి చేయడానికి సమ్మతించారు ఇందు కని అయిన రూ 5000 ఖర్చు పెట్టి ఆ బావిని మరామతు, చేయించాడు కూడాను

కీసరదగ్గర లారీ బోల్తా

జగయ్యపేట, ఏప్రిల్ 14 నిన్న రాత్రి విజయవాడనుండి జగయ్యపేట వస్తున్న లారీ కీసర అటవీల క్రింద పడిపోయినది లారీక్లీనరుగాను కాలు విరిగినది. డ్రైవరును అతడు తేరాడు



ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన ఆంధ్ర యువతీ సంస్కృతి కళాశాల 33 వ వార్షికోత్సవంలో అధ్యక్షునికి సన్మాన పత్ర సమర్పణ. వరాధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు.

తెలుగు భాషాసమితివారి బహుమతులు పుచ్చుకొన్న తెలుగు రచయితలను మొన్న గోఖలేహాలులో జరిగిన సభయందు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశగారు అభినందించారు. బహుమతులు పుచ్చుకొన్న శ్రీమతి ఈటంకూరు లక్ష్మీకాంతమ్మ, డి. వి. వి. ఆచార్లు, బింబమూరి వరాహ నరసింహాచార్యులు, హరి ఆదికేశవులుగార్లు చిత్రంలో వెనుకవ వరుసగా కూర్చొనియున్నారు.



ఒంగోలులో కొత్తగా స్థాపించిన జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి భవనం.

పెన్సిలిన్ మందును కనిపెట్టిన సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (71 ఏండ్లు) ఇటీవలనే అమలియా కోట్సొరిస్ అనే గ్రీకు యువతిని (డాక్టర్ 40 ఏండ్లు) వివాహమాడారు. ఈ నూతన దంపతులు చర్చిలో వివాహ కర్మాంగమైన తంతు ముగించుకొని బయటికి వస్తున్న దృశ్యమిది అలెగ్జాండరు మొదటిభార్య 1949 లో చనిపోయింది.

ట్రాముల నిలుపుదలవల్ల ఏర్పడిన పరిస్థితి

గవర్నమెంటుబస్సులద్వారా జయప్రదంగా ఎదుర్కొంటున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 15: ట్రాములను నిలుపుచేసిన ఫలితముగ ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనుటలో గవర్నమెంటు ట్రాన్స్‌పోర్టు వర్కర్ల సేవను ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి ఇవ్వాళ ఒక ప్రకటన చేస్తూ ఇల్లా అన్నారు.

"మదరాసు ఎలెక్ట్రిక్ ట్రాన్స్‌వేకం పనివారు హఠాత్తుగ బండను నిలిపివేసిందున ఏర్పడిన పరిస్థితిని డా॥ యం కృష్ణారావు అజమాయిషీ క్రింద ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు జయప్రదంగ ఎదుర్కొన్నది రోడ్డుమీద 54 బస్సులు అదనముగ తిరుగుతున్నాయి నగర శివార్లకు పొరుగూళ్ళకు వెళ్ళే బస్సులనుండి, లారీలను బస్సులుగమార్చి సర్దుబాటు చేయబడింది తద్వారా ట్రాముకంపెనీ వారి చర్య ఫలితముగ కలిగిన ఇబ్బంది చాలవరకు తొలగింపబడింది. 12 తేదీ ఆదివారం అంటే ట్రాములు నిలిచిపోయిన రోజున బస్సులు 2 లక్షల 70 వేలమంది ప్రయాణీకులను చేరవేసినట్లు తెలిసింది అంటే మామూలుగ బస్సులలో వెళ్ళే వారిని మినహాయిస్తే 70 వేల మంది ట్రాములలో తిరిగేవారు బస్సులలో వెళ్ళారన్నమాట ఇది ట్రాములు మామూలుగ ఆదివారం రోజులలో చేరవేసే ప్రయాణీకులలో 70% అవుతుంది

పోయవారంనాడు ఆ రోజుకూడ కిలవు అయినందున పరిస్థితి దాదాపు ఆదివారం వలెనే వుంది మంగళవారం ఆఫీసులు తెరచారు ఆ రోజున మామూలు ప్రయాణీకులు కంటే 75 వేలు ఎక్కువగ సుమారు 8 లక్షలమంది ప్రయాణం చేశారు ఆఫీసులన్నీ గోడలలో ట్రాములు పనచేసిన 1 లక్ష 25 వేల మంది ప్రయాణీకులను చేరవేసి ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లద్వారా సమముగ భారం ట్రాములలో ప్రయాణం చేసేవారిలో 60% ను చేరవేశాయి

ఇవ్వాళ పరిస్థితి నిన్నటి కంటె మెరుగుగ కనిపించింది ఆఫీసు వేళలలో ప్రయాణీకుల సమ్మర్దం తుంటే వేళలలో కూడ ట్రాములన్నప్పటికంటే త్వరగా జనము ప్రయాణం చేయగల్గారని పరిశీలన వల్ల తెలిసింది

కొంత వరకు పొరులుకూడ ఎవరికి వీలున్న ఏర్పాట్లువారు చేసుకున్నారు ఈ పద్ధతిని తీటకొనుటకు ఉత్సాహంతో పరిస్థితితో పనిచేసినందుకు అన్ని తరగతుల రవాణాశాఖ సిబ్బందినీ కూడ ఈ సందర్భంలో అభినందించవలసి వుంది

బస్సులు మధ్యలో ఆగి ఎల్లాంటి ఇబ్బంది ఇవ్వకుండా మెకానికల్ సిబ్బంది అత్యంత శ్రద్ధ తీసుకొని పని చేసింది ఇదంతియు అభినందించవలసిన విషయం

అవసరం వచ్చినప్పుడు ప్రజాభిమానమును దేశభక్తిని చూపించారు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఇవి పోతే ఇక ఈ పరిస్థితికి కారకులైన ట్రాన్స్‌వేకంపనీపై తీసుకొనవలసిన న్యాయ సంబంధమైన ఇతర చర్యలు గురించి ప్రభుత్వం వారు యోచిస్తున్నారు అని ముఖ్యమంత్రి ప్రకటనలో చెప్పారు

మహిళా సంగీత విద్యాలయం

గుంటూరు, ఏప్రిల్ 14 సంగీతాభివృద్ధి సంఘంవారి అధ్వర్యాన 10 వ తేదీన ఆంధ్ర మహిళా కర్నాటక సంగీత విద్యాలయం ప్రారంభించబడినది పాలపర్తి రామమూర్తి, పర్వతనేని వీరయ్య చౌదరి మున్నగువారు హాజరైనారు ప్రారంభించిన త్యాగరాజ స్వామివారి భూజజగింది శ్రీమతులు బి. వాణీదేవి, రంగమ్మగార్లు గానం చేశారు శ్రీ వీరయ్య చౌదరిగారి వందనములతో కార్యక్రమం ముగిసింది.

కాశ్మీరులో రేడియో సౌకర్యాల విస్తరణ

డా॥ కేస్కార్ హామీ

జమ్మూ, ఏప్రిల్ 15 కాశ్మీరులో రేడియో సౌకర్యాలను విస్తరించడానికి భారత ప్రభుత్వంవారు పూర్తి సహాయం చేస్తారని భారత ప్రభుత్వ సమాచార, ప్రచారశాఖమంత్రి డా॥ బి వి కేస్కర్ కాశ్మీరు సంస్థాన ప్రభుత్వానికి హామీయిచ్చారు

రేడియో కాశ్మీరు జమ్మూ సేవలలో కొత్తస్టూడియో ప్రారంభిస్తూ డా॥ కేస్కర్ ఇలా అన్నారు "రేడియో కాశ్మీరు ప్రాముఖ్యం భారతప్రభుత్వానికి బాగా తెలిసివున్నది గత రెండు సంవత్సరాలనుంచి కాశ్మీరు మహాజనులు ఎన్ని కష్టాలు వచ్చినా లెక్కచేయక పాల్గొన్న మహత్తరమైన పోరాటానికి రేడియో కాశ్మీరు సజీవమైన చిహ్నంగా వున్నది"

"ఈ ప్రజాస్వామ్య యుగంలో ప్రజల విజ్ఞానాభివృద్ధికి జనసామాన్య ప్రబోధానికి రేడియో అత్యావశ్యకము

ఈ ఉత్సవంలో యువరాజ్ కరణ సింగు, షేఖ్ మహమ్మద్ అబ్దుల్లా, జనరల్ యాదువాధీసింగు ఇంకా ఇతర సివిల్, మిలిటరీ అధికారులు, ప్రముఖ అధికారులు పాల్గొన్నారు

ఈ స్టూడియోను ప్రారంభించాల్సిందని డా॥ కేస్కరును ప్రార్థిస్తూ షేఖ్ అబుల్లా ఇలా అన్నారు "ఎత్తియును, మతి పక్షపాతి రాహిత్యమును రేడియో కాశ్మీరు నిరంతరంగా ప్రచారం చేస్తున్నందుకు నేను సంతృప్తి జెందుతున్నాను, గర్విస్తున్నాను సత్యము, సౌందర్యము ఈ రెండూ రేడియో కాశ్మీరు మూలస్థంభాలు"

చిన్నపరిశ్రమలద్వారా నిరుద్యోగ నివారణ

కాంగ్రెస్‌కార్యదర్శి అగర్వాలా అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 "కుటీర పరిశ్రమలకు చేతివిండా పనిచూపకుండా సాంఘిక సేవను గూర్చి, భిక్షతను గూర్చి కబురులు చెప్పడం అర్థవిరహితము. కనుక నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వంవారు చిన్న పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను భారీ ఎత్తున ప్రోత్సహించే ధైర్యవంతమైన విధానం అవలంబించాలి" అని కాంగ్రెసు కార్యదర్శి ప్రొ॥ ఎస్ ఎన్ అగర్వాల్ కేంద్ర యిక్కడ కోరారు

గత రాత్రి ఢిల్లీ రేడియో స్టేషను నుంచి ప్రసంగిస్తూ ప్రొ॥ అగర్వాల్ ఈ క్రింది సూచన చేశారు "ముఖ్యంగా విద్యావంతులైన నిరుద్యోగ యువకులకుగాను 500 రూపాయలనుండి 5 వేల రూపాయల వరకు పెట్టుబడితో చిన్న పరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వంవారు స్కీములు తయారు చేయాలి

దేశీయులలో స్వదేశీ అభిమానమును పునరుద్ధరించడం అవసరము ఇట్టి అభిమానంవల్ల స్వదేశీయ వస్తువులు బాగా అమ్ముడుపోయే అవకాశం వుంటుంది

తమ కాళులకు కుటీర పరిశ్రమలలోను, చిన్న పరిశ్రమలలోను తయారైన వస్తువులను కూర్చి కే వాడడానికి ప్రభుత్వం నిశ్చయించాలి

విద్యావిధానాన్ని పూర్తిగా మార్చివేయాలి ప్రాథమిక విద్యావిధానాన్ని అవలంబించాలి విద్యాభ్యాసంతో కాయకష్టమును మేళవిస్తే తప్ప దేశ ఆర్థిక పునాదులు పటిష్టంగా వుండవు

సాంఘిక సేవను నిర్బంధం చేయాలి ఆరు నెల్లో, ఒక సంవత్సరమో సాంఘిక సేవచేస్తే తప్ప యువకులకు పట్టాలు ఇవ్వకూడదని నా అభిప్రాయము"

నేపాలులోని భారతీయ సైనిక ప్రతినిధివర్గం

ఉపసంహరణకు ఢిల్లీ విముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 నేపాలు నుంచి భారతీయ మిలిటరీ ప్రతినిధి వర్గాన్ని ఉపసంహరించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని భారతప్రభుత్వ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి ఎస్ కే ఖందాగారు పార్లమెంటులో ఈవేళ వెల్లడిచేశారు ఈ ప్రతినిధి వర్గం నేపాలుకు 1952 ఏప్రిల్ లో పంపబడింది

ప్రతినిధివర్గాన్ని ఉపసంహరించవలసిందిగా కోరుతూ నేపాలు కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం చేసిందనే విషయం ప్రభుత్వానికి తెలుసు నా అన్న ప్రశ్నకు తెలుసునని ఆయన జవాబిచ్చారు.

ప్రాణం కాపాడిన పోలీసుకు బహుమతి

నెల్లూరు ఏప్రిల్ 13 కావలిలో దూకిన ఒక ఆడుమనిషి ప్రాణాలు కాపాడిన పోలీసు హెడ్ కానిస్టేబిల్ శ్రీయస్ గోపాలరావుగారికి నెల్లూరు జిల్లా కలెక్టరు ఏప్రిల్ 9 వ తేదీన 50 రూ ల బహుమతి యిచ్చారు ఆయనకు సహాయపడి మరో యిద్దరికి తలా 20 రూ లు యిచ్చారు

అంతకుముందు నెల్లూరు మూలపేట కాపురస్తులకు యస్ యస్ కృష్ణమూర్తిగారి యింట్లో, బంగారు గొలుసు ఒకటి పోయిన సందర్భంలో, పనివుడి ఆడమ్మ తీసినట్లు అనుమానించి ఫిర్యాదు చేయగా సదరు హెడ్ కానిస్టేబిల్ గోపాలరావుగారు, ఆ దమ్మయినుండి పోదాచేయడానికి వెళ్ళారు అప్పుడు ఆడమ్మ బావి ప్రక్కనికి వెడతానని చెప్పి బయటకు వచ్చి ప్రక్కనే ఉన్న బావిలోకి దూకింది దీనిని హెడ్ కానిస్టేబిల్ గోపాలరావుగారు కూడా వెంటనే బావిలో దూకి ఆమెను మయటకు తీశారు ఆమె పై ఆత్మహత్యా నేరం ఆరోపింపబడినది బావిలో దూకి బయటకు తీసినందుకు, అతని ధైర్యసాహసాలకు ప్రశంసాచిహ్నంగా పై బహుమతులయివ్వబడినవి (స్వ వి)

శ్రీమతి మల్లాది వసుంధరగారికి రు 1000/-లు బహుమతి

తెలుగులో ఉత్తమ నవల రచించినందుకు

వాల్తేరు, ఏప్రిల్ 14 తెలుగులో ఉత్తమ నవల రచించినందుకుగాను కనకమల్లి వాస్తవ్యురాలు శ్రీమతి మల్లాది వసుంధరగారికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు రు 1000/-లు బహుమతి నిచ్చారు ఈ నవలపేరు "తెనాలూరు పట్టణం" తెనాలూరు మధుర దిల్చారులను గురించి ఈమె వ్రాశారు

చిత్తూరు కో ఆపరేటివ్ బ్యాంకు నూతన డైరెక్టర్లు

చిత్తూరు ఏప్రిల్ 14 చిత్తూరు కో ఆపరేటివ్ టవున్ బ్యాంకు సర్వసభ్య సమావేశం శ్రీ జి గురవప్ప నాయుడుగారి అధ్యక్షతన మొన్న జరిగినది పరిపాలనా వివేదిక ఆమోదించిన పిదప నూతన డైరెక్టర్లు ఎన్నుకొనబడినారు శ్రీ జి గురవప్ప నాయుడు, పార్థసారథి అయ్యంగారు, ఎంకట సుబ్బయ్య, సి కె రెడ్డి, గాదిరాజు సత్యనారాయణమూర్తి పి ఎతిరాజులు నాయుడు, కె రాజు మొదలిగార్లు (స్వ వి)

మహారాష్ట్రంలో నెహ్రూ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిలు 15: భారతప్రధాని పండిత నెహ్రూ ఏప్రిల్ 28 నుంచి మహారాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పర్యటిస్తారు. ఈ సందర్భంలో ఆయన అజంతా గుహలను కూడా దర్శించనున్నట్లు తెలుస్తున్నది.

గుండి మ్రింగిన బాలుని దుర్మరణం

భీమడోలు ఏప్రిల్ 13: ఈ గ్రామం కాపురస్థులు శ్రీ పడ్లపల్లి సూర్యనారాయణ శిర్మగారి రెండవ కుమారుడు వీరగణపతి క్రితం ఆదివారం నాడు ఉదయం ప్రమాదవశాత్తు చొక్కాగుండీ మ్రింగడం చేత చనిపోయాడు పిల్లవాని వయస్సు 6 ఏండ్లు.

వివాహ మహోత్సవము



చి॥ శేషారావు — చి॥ సౌ॥ సత్యవతి

స్వర్గీయ అన్నెం రత్నయ్యగారి జ్యేష్ఠ పుత్రుడు చి॥ శేషారావుకు, శ్రీమంగళ గంగయ్యగారి పుత్రిక చి॥సౌ॥ సత్యవతికి వివాహము 2-4-1953 తేది గురువారమునాడు లక్కవరం గ్రామం (బట్టేలంక)లో కన్యాదాతగారి స్వగృహమందు వైభవముగ జరిగినది. ఉభయ గోదావరి జిల్లాలలోని ప్రముఖులకేకులు ముహూర్తమునకు విచ్చేసి వధూవరుల జాతీర్యదించి, కొన్నాళ్లు చదివించిరి. బంధుమిత్రులు పలువురు శుభసందేశములను పంపిరి.

ఏప్రిల్ 24 న విడుదల!
విశాలాంధ్రంతటా!
వాగూర్ సినీ ప్రొడక్షన్సువారి

"అమరకవి" (తెలుగు)
* త్యాగరాజ భాగవతార్ * టి. ఆర్. రాజకుమారి * లలిత * పద్మిని * బి. యస్. సరోజ * పి. శ. పరమ్మతి * N S. కృష్ణన్ * T. A. మధురం నటించినది.
— సమ్రియా రిలీజు —

6 వ వారము
విశాలాంధ్రలో విజయవంతముగా నడుచుచున్నది.

కృష్ణా పిక్చర్సువారి
అమ్మలకల్లు
చమ్రియా రిలీజు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No.7, Thambu Chetty St, Madras.